ANDHRA JYOTI, Vijayawada. Regd No. H 543

ఉదయం

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

Telephone: 4343

సంపుటి 9 : సంచిక 53 | విజయవాడ, ఆగస్టు 23, 1968 శుక్రవారం | 6 పేజీలు : 12 పైసలు

చందా రేట్లు

	పోస్టు ద్వారా	పోస్టు ద్వారా
	ఏజెంట్ ద్వారా	
	రూ. పై.	రూ. పై.
ఒక మాసానికి	2-75	5-00
మూడు మాసాలకు	11-25	15-00
ఆరు మాసాలకు	22-50	30-00
సంవత్సరానికి	45-00	60-00

వర్తమానాలకు మేనేజర్

ఆంధ్రజ్యోతి, పో.బా.నెం. 331 విజయవాడ-2.

సుఖకరమైన పంటలకు! అధిక లాభాలకు!

గ్రోమోర్ ఇమ్యూనిటీ ఫాస్ఫేట్ 28-20-0

మీకు కావలసిన గ్రోమోర్ ఎరువులకు ఈ పోర్టు బ్రాండ్ గుర్తుంచే మా డిస్ట్రిబ్యూటర్ వద్ద వెతకండి.

కోరమాండల్ గ్రోమోర్ ఎరువులు

వార్సా సంధి రాజ్యాలకు చెక్ ప్రభుత్వం హెచ్చరిక

సేనలను వెంటనే ఉపసంహరించకపోతే ప్రతీకార చర్యలు తప్పవని ప్రాగ్ స్పష్టీకరణ

యథాతథ స్థితి పునరుద్ధరణకు దోహదం చేయవలసిందిగా రష్యన్ కూటానికి విజ్ఞప్తి

మాస్కో ప్రతినిధులతో ఒక వర్గం సంప్రతింపులు: డూబ్ చెక్ ప్రభృతుల నిర్బంధం

ప్రాగ్, ఆగస్టు 22—

చెకొస్లొవాకియాలో సాధారణ పరిస్థితి నెలకొనడానికి అనువుగా సేనలను ఉపసంహరించాలని చెక్ ప్రభుత్వం రష్యా, వార్సా సంధి రాజ్యాలను కోరింది.

తమ అభ్యర్థనను పాటించకపోయినపక్షంలో తగు చర్యలు గైకొనే హక్కు తమకున్నదని చెక్ ప్రభుత్వం వార్సాసంధి దేశాలను హెచ్చరించింది.

చెక్ పార్టీ నాయకులు డూబ్‌చెక్‌ను సోవియెట్ సైనికులు అజ్ఞాత ప్రదేశానికి [illegible] ఒక [illegible] అధికారులతో సంప్రతింపులు జరుపుతున్నట్టు ప్రాగ్ రేడియో ప్రకటించింది.

చెకొస్లొవాకియా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి అలగ్జాండర్ డూబ్‌చెక్‌ను, మరొక ముగ్గురు అధికారులను సోవియెట్ సైనికులు అజ్ఞాత ప్రదేశానికి తరలించారు.

డూబ్‌చెక్‌తోపాటు పార్లమెంటు చైర్మన్ జోసెఫ్ స్పాకోవిస్కీ, కేంద్ర కమిటీసభ్యుడు డాక్టర్ ఫ్రాంటిసెక్ క్రిగెల్‌ను, జనరల్ కమిటీ చైర్మన్‌ను, ప్రసీడియం సభ్యుడు జోసెఫ్ స్పాసెక్‌ను సైనికదళాలకు చెందిన కారులో తీసుకువెళ్ళారు.

వారిని కమ్యూనిస్టు పార్టీ కేంద్రకమిటీ భవనం నుంచి తీసుకెళ్ళారని పెటికా ప్రకటించింది.

చెక్ ప్రధాని అజ్ఞాతప్రదేశానికి తరలింపు

డూబ్‌చెక్‌ను అజ్ఞాత ప్రదేశానికి తరలింపు జరిగిన కొద్దిసేపటికి ప్రభుత్వ ప్రెసిడియం భవనం నుంచి చెక్ ప్రధాని ఒల్డ్రిచ్ సెర్నిక్‌ను సోవియెట్ సైనికులు రవాణా వాహనం వద్దకు తీసికెళ్ళారు. ఆ వాహనంలో ఆయనను అజ్ఞాత ప్రదేశానికి తీసుకెళ్ళారని చెకొస్లొవాకియా అధికార వార్తా సంస్థ "పెటికా" ప్రకటించింది.

నేషనల్ అసెంబ్లీలో సైనికుల ప్రవేశం

సోవియెట్, వార్సాసంధిరాజ్యాల సైన్యాలు చెక్ నేషనల్ అసెంబ్లీలో ప్రవేశించాయని "పెటికా" వెల్లడించింది.

అయితే అసెంబ్లీ సమావేశం కొనసాగుతున్నదని కూడా ఆ వార్తా సంస్థ ప్రకటించింది.

"రష్యా దురాక్రమణ దాడి అక్రమం"

చెక్ ప్రెసిడెంట్ ఉద్ఘాటన

చెకొస్లొవాకియా ప్రెసిడెంట్ లుడ్విగ్ స్వొబోడ నిన్న రేడియోద్వారా ప్రసంగిస్తూ, చెకొస్లొవాకియా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి అలగ్జాండర్ డూబ్‌చెక్‌ను, మరొక ముగ్గురు అధికారులను సోవియెట్ సైనికులు అజ్ఞాత ప్రదేశానికి తరలించారు.

డూబ్‌చెక్‌తోపాటు పార్లమెంటు చైర్మన్ జోసెఫ్ స్పాకోవిస్కీ, కేంద్ర కమిటీసభ్యుడు డాక్టర్ ఫ్రాంటిసెక్ క్రిగెల్‌ను, జనరల్ కమిటీ చైర్మన్‌ను, ప్రసీడియం సభ్యుడు జోసెఫ్ స్పాసెక్‌ను సైనికదళాలకు చెందిన కారులో తీసుకువెళ్ళారు.

వారిని కమ్యూనిస్టు పార్టీ కేంద్రకమిటీ భవనం నుంచి తీసుకెళ్ళారని పెటికా ప్రకటించింది.

చెక్ ప్రధాని అజ్ఞాతప్రదేశానికి తరలింపు

డూబ్‌చెక్‌ను అజ్ఞాత ప్రదేశానికి తరలింపు జరిగిన కొద్దిసేపటికి ప్రభుత్వ ప్రెసిడియం భవనం నుంచి చెక్ ప్రధాని ఒల్డ్రిచ్ సెర్నిక్‌ను సోవియెట్ సైనికులు రవాణా వాహనం వద్దకు తీసికెళ్ళారు. ఆ వాహనంలో ఆయనను అజ్ఞాత ప్రదేశానికి తీసుకెళ్ళారని చెకొస్లొవాకియా అధికార వార్తా సంస్థ "పెటికా" ప్రకటించింది.

నేషనల్ అసెంబ్లీలో సైనికుల ప్రవేశం

సోవియెట్, వార్సాసంధిరాజ్యాల సైన్యాలు చెక్ నేషనల్ అసెంబ్లీలో ప్రవేశించాయని "పెటికా" వెల్లడించింది.

అయితే అసెంబ్లీ సమావేశం కొనసాగుతున్నదని కూడా ఆ వార్తా సంస్థ ప్రకటించింది.

"రష్యా దురాక్రమణ దాడి అక్రమం"

చెక్ ప్రెసిడెంట్ ఉద్ఘాటన

చెకొస్లొవాకియా ప్రెసిడెంట్ లుడ్విగ్ స్వొబోడ నిన్న రేడియోద్వారా ప్రసంగిస్తూ, రష్యన్ దాడి అక్రమమైనదని ప్రకటించారు.

చెకొస్లొవాకియాలో రాజ్యాంగ రద్దయిన ప్రభుత్వం అనుమతించకుండా ఈ దాడి జరిగిందని ఆయన స్పష్టపరచారు.

ఆక్రమణ సైన్యాలు వెంటనే ఉపసంహరించదలాలని ఆయన కోరారు.

సంస్కరణ కార్యక్రమం కొనసాగగలదని ఆయన పునరుద్ఘాటించారు.

ప్రాగ్‌లో కాల్పులు

చెక్ రాజధాని ప్రాగ్ కేంద్ర భాగంలో వెన్సెస్లాస్ ప్రాంతంలో నిన్న రాత్రి 3.30 గంటలకు (భారత కాలమానం) సోవియెట్ వార్తాసంస్థ రాజ్యాల సైనికులు ఆటోమాటిక్ ఆయుధాలద్వారా తీవ్రమైన కాల్పులు జరిపారు.

23 మంది మృతి

చెకొస్లొవాకియా ఆక్రమణ సందర్భంలో మొత్తం 23 మంది మరణించినట్టు ప్రాగ్ రేడియో ప్రకటించింది.

మరణించిన వారిలో కొందరు సోవియెట్ సైనికులు కూడా వుండవచ్చు.

ప్రాగ్ రేడియో సమీపంలో జరిగిన సంఘర్షణలో ఏడుగురు మరణించారు.

లిబరెన్‌లో అరుగురు, కోసినెలో పది మంది మరణించారు.

కోసినెలో మరణించినవారిలో కొందరు సోవియెట్ సైనికులున్నారు.

టాంకుకు విప్పు అంటుకున్న సంఘటనలో వారు మరణించారు.

ప్రాగ్ మేయర్ నిర్బంధం

ప్రాగ్ మేయర్‌ను టౌన్ హాలులో సోవియెట్ సైనికులు నిర్బంధంలోవుంచారు. సోవియెట్ కమాండర్‌తో మాట్లాడడానికి మేయరుకు అనుమతి యివ్వలేదు.

ప్రజల శాంతియుత ప్రతిఘటన

సోవియెట్ ఆక్రమణకు విరవనగా చెక్ ప్రజలకు శాంతియుత ప్రతిఘటన ప్రారంభమయింది.

ఉదయం పత్రికలో కమ్యూనిస్టు దేశాల సైన్యాలు చెకొస్లొవాకియాలో ప్రవేశించడం పెద్ద పొరపాటు. దీనివలన యూరప్‌లో శాంతికి ముప్పు వాటిల్లినది. అదే విధంగా ప్రవంచ సోషలిస్టు ఉద్యమానికి హాని జరిగింది" అని ఆయన అన్నారు.

ఉదయం పత్రికలో కమ్యూనిస్టు దేశాల సైన్యాలు చెకొస్లొవాకియాలో ప్రవేశించడం పెద్ద పొరపాటు. దీనివలన యూరప్‌లో శాంతికి ముప్పు వాటిల్లినది. అదే విధంగా ప్రవంచ సోషలిస్టు ఉద్యమానికి హాని జరిగింది" అని ఆయన అన్నారు.

ఎం. పి. ల మౌనయాత్ర

న్యూఢిల్లీ, ఆగస్టు 22—చెకొస్లొవాకియాలో సోవియెట్ యూనియన్, ఇతర కమ్యూనిస్టు దేశాలు నిన్న సాయుధ జోక్యం కలిగించుకోవడంపట్ల తమ "ఆగ్రహాన్ని" తెలియజేయడానికి వంద మంది పార్లమెంటుసభ్యులు నేడు తీన్ మూర్తి భవనంనుంచి చాణక్యపురిలోని రష్యా దౌత్య కార్యాలయం వద్దకు మౌనంగా ఊరేగింపు జరిపారు.

ఆ ఊరేగింపులో ఆచార్య కృపలానీ, శ్రీమతి సుచేతా కృపలానీ, ఆచార్య ఎన్. జి. రంగా, శ్రీ ఎం. ఆర్. మసాని, శ్రీ బిరాజ్ మహాక్, శ్రీ మధులిమాయె, శ్రీ ఎస్.ఎం. జోషి మొదలైన పార్లమెంటు సభ్యులు ఉన్నారు.

"చెకొస్లొవాకియాపై రష్యా నగ్నంగా దురాక్రమణ జరపడాన్ని" ఆ దౌత్య కార్యాలయం ముందు ప్రసంగించిన వక్తలు విమర్శించారు. ప్రపంచంలోని ప్రజాస్వామిక దేశాలకు యిదొక సవాల్ అని కూడా వారు హెచ్చరించారు. ఊరేగింపు శాంతియుతంగా జరిగింది. ఎటు వంటి సంఘటనలు జరగలేదు.

ఆ దౌత్య కార్యాలయానికి వెళ్ళే అన్ని మార్గాలలోను గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయబడింది. విషేధాజ్ఞలు ఉన్నప్పటికీ, ప్రదర్శకులను దౌత్య కార్యాలయం వద్దకు పోలీసులు వెళ్ళనిచ్చారు.

లోకంతీరు

"కంపెనీల నుంచి విరాళాలు తీసుకోకుండా, చేతి డబ్బు పెట్టుకుని దేశసేవ ఎవరు చేస్తారండీ? మీ పిచ్చిగాని!"

చెక్ ప్రజల హక్కుల పరిరక్షణకు కృషి

ఇండియా సర్వవిధాలా యత్నించగలదని లోకసభలో ప్రధాని ఇందిర ప్రకటన

సోవియెట్ చర్యను ఖండించాలన్న తీర్మానం తిరస్కృతి

న్యూఢిల్లీ, ఆగస్టు 22 —

చెకొస్లొవాకియాకుగల సమితి ప్రజాళికా హక్కులను అన్ని విధాలా పరిరక్షించడానికి ఇండియా కృషిచేయగలదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు లోకసభలో ప్రకటించారు.

చెకొస్లొవాకియాలోనికి సోవియెట్ సేనల ప్రవేశం సమితి ప్రజాళికను ఉల్లంఘించినట్టేనని పార్లమెంటు కాంగ్రెసు సభ్యురాలు శ్రీమతి సుచేతా కృపలాని ప్రతిపాదించిన తీర్మానాన్ని లోకసభ నేడు 185-82 ఓట్లలో త్రోసిపుచ్చింది.

భద్రతా సంఘంలో సర్వదేశంగా తన పాత్రను నిర్వహించే విషయంలో ఇండియా మార్గానికి పట్టి అవకాశం వుండబోదన్న అభిప్రాయాన్ని శ్రీమతి గాంధి వ్యక్తంచేశారు.

నాలుగు గంటల పాటు జరిగిన చర్చకు సమాధానమిస్తూ ప్రధాని [illegible] వదాన్ని మార్చు చేయవలసిన అవసరంలేదని ప్రధాని స్పష్టం చేశారు.

సోవియెట్ "దురాక్రమణ"ను ఖండించాలని పలువురు సభ్యులు కోరారు.

తమ భవితవ్యాన్ని నిర్ణయించుకొనే విషయాన్ని చెకొస్లొవాకియా పౌరులకే వదలివేసి, చెకొస్లొవాకియాలో ప్రవేశించిన సేనలన్నీ వెంటనే ఉపసంహరించాలని నిన్న తాను చేసిన ప్రకటన ఈ వైఖరిని స్పష్టం చేయడం లేదా అని శ్రీమతి గాంధి ప్రశ్నించారు.

రుమేనియా భద్రతకు ముప్పు?

బుఖారెస్ట్, ఆగస్టు 22 — దేశస్వాతంత్ర్యాన్ని పరిరక్షించేందుకు జాతీయ ప్రజా సైనిక దళాన్ని ఏర్పాటు చేయాలని రుమేనియా నిర్ణయించినట్టు కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి నికొలస్ సియుసెస్కు ప్రకటించారు.

చెకొస్లొవాకియాపై రష్యా దండయాత్ర ఆయన విశదంగా విమర్శించారు.

"అయిదు సోషలిస్టు దేశాల సైన్యాలు చెకొస్లొవాకియాలో ప్రవేశించడం పెద్ద పొరపాటు. దీనివలన యూరప్‌లో శాంతికి ముప్పు వాటిల్లినది. అదే విధంగా ప్రపంచ సోషలిస్టు ఉద్యమానికి హాని జరిగింది" అని ఆయన అన్నారు.

ఉద్రిక్త జనసమూహంపై హైదరాబాద్‌లో కాల్పులు

అఫ్జల్‌గంజ్ ప్రాంతంలో సంఘర్షణ: ఇన్‌స్పెక్టర్‌కు కత్తిపోటు; 19 మందికి గాయాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 22—

ఉద్రిక్తమైన జన సమూహాన్ని చెదరగొట్టడానికి ఉస్మానియా జనరల్ ఆసుపత్రి సమీపంలోను, బేగం బజారు ప్రాంతంలోను పోలీసులు రెండుసార్లు కాల్పులు జరిపారు

వ్యక్తిగత సంఘర్షణలకు బలై వ్యక్తి మృతదేహాన్ని కొనిపోతున్న సందర్భంలో ఈ ఉదయం ఆస్పత్రిలో మరణించిన ఒక

(మిగతా 3 వ పేజీలో)

ప్రాగ్‌లో కొత్త ప్రభుత్వం?

ప్రాగ్, ఆగస్టు 22— చెకొస్లొవాకియాలో ఎర్పాటు 'చెయడంలో [illegible] అధికారులు కృతకృత్యులైనట్టు ప్రాగ్‌లో రహస్య రేడియో నేడు ప్రకటించింది.

ప్రాగ్‌లో సైనిక శాసనం

న్యూఢిల్లీ, ఆగస్టు 22— ప్రాగ్‌లో సైనిక శాసనం ప్రవేశపెట్టినట్టు వాయిస్ ఆఫ్ అమెరికా నేడు వెల్లడించింది.

ఆంధ్రప్రదేశ్‌లో కనివిని ఎరుగని అనావృష్టి

ప్రస్తుతం రాష్ట్రం అత్యంత క్లిష్టస్థితిని ఎదుర్కొంటున్నట్టు ముఖ్యమంత్రి ప్రకటన

దుర్భిక్షానికిలనైనవారికి సత్వరసహాయాన్ని సమకూర్చాలని కలెక్టర్ల సమావేశంలో విజ్ఞప్తి

రాష్ట్రంనుంచి ఆహార ధాన్యాల ఎగుమతులను రద్దుచేసి, హెచ్చు మొత్తాలలో జొన్నలు వగైరాలు దిగుమతిచేసికోనున్నట్టు సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 22—

రాష్ట్రంలోని విస్తారమైన ప్రాంతంలో కనివిని ఎరుగని దుర్భిక్ష పరిస్థితులకు లోనైన లక్షలాది ప్రజలకు సత్వర సహాయాన్ని అందించడానికి "చురుకుగా తక్షణ చర్యలను" తీసికొనాలని నేటి ఉదయం ఇక్కడ ప్రారంభమైన కలెక్టర్ల సమావేశంలో గవర్నర్ శ్రీ ఖందూభాయ్ దేశాయ్, ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి సూచించారు

ఇక్కడ డాబీస్ హాలులో ఏర్పాటైన కలెక్టర్ల సమావేశం మూడు రోజులు జరుగుతుంది.

గవర్నర్ శ్రీ ఖందూభాయ్ దేశాయ్ ఈ సమావేశాన్ని ప్రారంభిస్తూ, ఇటీవల అనంతపురాన్ని ఉద్దేశించి శ్రీ మురార్జీ దేశాయ్ సందర్శించడం రాష్ట్రంఎదుర్కొంటున్న సమస్యలను మరింతగా అవగాహన చేసుకొని, మన రాష్ట్రం నుంచి మన విగా చిని శీఘ్రతంగా పారద్రోలడానికి అవసరమైన చర్యలను తీసికొనడానికై మనకుతగు తోడ్పాటును లభించజేయడానికి దోహదకరంకాగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి రాష్ట్రంలో ఉత్పన్నమైన దుర్భిక్ష పరిస్థితిని సవివరంగా తెలియజేస్తూ, ఆంధ్రప్రదేశ్ అత్యంత క్లిష్టస్థితిని ఎదుర్కొంటున్న సమయంలో కలెక్టర్ల సమావేశం జరుగుతున్నదని, రాష్ట్రం గతంలో దుర్భిక్షానికి ఎన్నో సార్లు లోనైన విషయం విదితమేనని, కాని, ఈ ఏడాదిలో అది ఎదుర్కొంటున్న క్లిష్ట స్థితి కనివిని ఎరుగనట్టిదని ప్రకటించారు.

ముఖ్యమంత్రి తన ప్రసంగంలో ఇలా చెప్పారు:

"రాష్ట్రంలో ఈ ఏడాది వర్షాలు యాభై శాతంకంటె తక్కువగా పున్నాయి. ఇంకా పూర్తి వివరాలు అందిలేదు. కాని, ఇప్పటి అంచనాలప్రకారం రాబోయే పంటలు పండించే మొత్తం 63.81 లక్షల ఎకరాలలో ఈ సంవత్సరం 40 లక్షల ఎకరాల భూమి అసలు సాగు కాలేదు. మెట్టపైపంటలు పండించే మొత్తం 140 లక్షల ఎకరాలలో 78 లక్షల ఎకరాలలో మాత్రమే విత్తనాలు నాటారు. సాగుచేసిన ప్రాంతా

(మిగతా 2 వ పేజీలో)

పంజాబ్‌కు ప్రెసిడెంట్ పరిపాలన

గవర్నర్ సిఫారసు

న్యూఢిల్లీ, ఆగస్టు 22 —

పంజాబ్ గవర్నర్ డాక్టర్ డి. సి. పవాటే తమ రాష్ట్రంలో ప్రెసిడెంట్ పరిపాలనను ప్రవేశపెట్టిమధ్యంతరం ఎన్నికలు జరిపించాలని సిఫారసు చేశారు

గవర్నర్ వివేదిక నేడు రాష్ట్రపతి డాక్టర్ జాకీర్‌హుసేన్‌కు చేరింది.

గవర్నర్ డాక్టర్ పవాటే తన సంక్షిప్త వివేదికలో గిర్ మంత్రివర్గం రాజీనామాతో రాష్ట్రంలో ఉత్పన్నమైన రాజకీయ పరిస్థితిని సమీక్షించారు.

ప్రత్యామ్నాయ మంత్రివర్గ నిర్మాణావకాశాల పరిశీలనకు తాను చేసిన ప్రయత్నాలగురించి రాష్ట్రపతికి గవర్నర్ వివేదించారు.

రాష్ట్రంలోని వివిధ పక్షాల నాయకులతో తాను జరిపిన సంభాషణల గురించి ఆయన పేర్కొన్నారు.

ప్రస్తుత పరిస్థితులలో సుస్థిర ప్రభుత్వ నిర్మాణం సాధ్యంకాదన్న అభిప్రాయాన్ని వివిధ పక్షాల నాయకులు తనకు వ్యక్తం చేసినట్టు గవర్నర్ ప్రకటించారు.

ప్రెసిడెంట్ పరిపాలనను విధించి వీలైనంత త్వరలో మధ్యంతరం ఎన్నికలు జరిపించాలని వారు కోరినట్టు కూడా గవర్నర్ తెలియజేశారు.

ఆగస్టు 27 విడుదల





పెద్దకర్మ

నా తల్లిగారు పాలడుగు కోటమ్మగారు 16—8—68 శుక్రవారంనాడు పరమపదించినారు. పెద్ద కర్మ 25—8—68 ఆదివారమునాడు మామిళ్ళగూడెములో జరుపబడును.

మామిళ్ళగూడెం. 20—8—68. } ఇట్లు. పాలడుగు మాధవరావు.

1968 ఆగస్టు 23 శుక్రవారం
శ్రీ కీలకనామ సంవత్సర
శ్రావణ అమావాస్య
అమావాస్య : తె॥ 5.26 శ్లేష : సా॥ 3.51
వర్జ్యం : రా॥ 3.56 నుంచి 5.33 వరకు

• • •

1968 ఆగస్టు 24 శనివారం
శ్రీ కీలకనామ సంవత్సర
భాద్రపద శుద్ధ పాడ్యమి
పాడ్యమి : తె॥ 4.40 మఘ : సా॥ 4.02
వర్జ్యం : రా॥ 11.57 నుంచి 1.32 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

పంజాబు పరిణామాలు

నేడో రేపో పంజాబులో రాష్ట్రపతి పాలన

రానున్నది ముఖ్యమంత్రి లక్ష్మణసింగ్ గిల్ ఆఖరి క్షణంవరకు పదవిని పట్టుకుని ప్రాకులాడి, మరి లాభంలేదని తేలిపోగానే తన మంత్రివర్గం రాజీనామాను గవర్నరుకు సమర్పించారు రాష్ట్రపతి పాలనను విధించాలని, మధ్యంతరం ఎన్నికలు జరపాలని గవర్నరు సిఫారసు చేశారు దీన్ని కేంద్రం నేడో రేపో ఆమోదిస్తుందనే ఆశించవచ్చు.

నిజానికి ఈ పరిణామం అనివార్యమని ఎన్నడో తేలిపోయింది. అయినా ఇంతకాలం ఆలస్యం కావడానికి ముఖ్యమంత్రి గిల్ బాధ్యత కంటె కాంగ్రెసు అధిష్ఠాన వర్గానిదే హెచ్చు బాధ్యత గిల్ మంత్రివర్గానికి తన సమర్థనను ఉపసంహరించడానికి కాంగ్రెసు అవసరమైన దానికంటె ఎక్కువకాలం తీసుకున్నది ఇప్పుడు కాంగ్రెసు గిల్ మంత్రివర్గాన్ని మరి సమర్థించరాదని నిర్ణయించడంతో అతడు రాజీనామా ఇవ్వక తప్పలేదు

క్రిందటి నవంబరులో శ్రీ లక్ష్మణసింగ్ గిల్ అంతవరకు తాను మంత్రిగా, సభ్యుడుగా ఉన్నూవచ్చిన యునైటెడ్ ఫ్రంట్ నుంచి పదిహేనుగురు సభ్యులతోసహా బయటికి వచ్చి జనతా పార్టీని స్థాపించారు ఫ్రంటు ప్రభుత్వం అల్పసంఖ్యాకమైపోవడంతో పతనమైంది కాంగ్రెసు తానుకూడా మైనారిటీపార్టీయే కావడంతో మంత్రివర్గ నిర్మాణానికి సాహసించలేదు కాని, గిల్‌ను సమర్థించడానికి నిశ్చయించింది ఆ విధంగా గిల్ ముఖ్యమంత్రి కావడం మైనారిటీ మంత్రివర్గాన్ని నిర్మించి, కాంగ్రెసు సమర్థనతో ప్రభుత్వాన్ని కొనసాగించడం జరిగింది

తొమ్మిది నెలలుగా సాగిన గిల్ ప్రభుత్వం సాధించిన ఘనకార్యమేమీ లేదు. కాంగ్రెసు దయాదాక్షిణ్యాలపై ఆధారపడి అనిశ్చిత పరిస్థితులలో పరిపాలన సాగించవలసి వచ్చినందున, అది ఏ ఘనకార్యాన్నయినా సాధించగలదని ఆశించడం కూడా అనవసరమే

ఈ వ్యవహారంలో కాంగ్రెసు ప్రతిష్ఠ ఏమైనా పెరిగిందా అంటే అదీ లేదు మైనారిటీ పార్టీ ప్రభుత్వాన్ని సమర్థించిందనే వాదుకు అది లోనైంది అంతేకాదు, ఈ చర్య వల్ల దానిలో సమైక్యం సయితం భంగపడే లక్షణాలు బయలుదేరాయి శ్రీ రారేవాలా నాయకత్వాన వున్న ఒక పెద్దవర్గం కాంగ్రెసు గిల్ మంత్రివర్గాన్ని సమర్థించరాదని, మరొక వర్గం సమర్థించాలని వాదోపవాదాలకు దిగాయి ఈ భిన్నవాదాలమధ్య ఏ నిర్ణయానికి రాలేక కాంగ్రెసు అధిష్ఠానవర్గం కూడా ఇన్నాళ్లుగా ఊగిసలాడుతూ వచ్చింది చివరికి అది గిల్ మంత్రివర్గాన్ని సమర్థించరాదనే నిర్ణయమే చేయడం హర్షించదగింది.

మరొకందుకు కూడా కాంగ్రెసు అధిష్ఠాన వర్గాన్ని అభినందించాలి గిల్ ప్రభుత్వాన్ని పడగొట్టగానే, మంత్రివర్గాన్ని ఏర్పరచే అవకాశం కాంగ్రెసుకివ్వాలని పంజాబు కాంగ్రెసులో కొందరు కోరారు దీన్ని త్రోసిపుచ్చడం కూడా సమంజసంగానే జరిగింది కాంగ్రెసు ఇప్పటికీ అల్పసంఖ్యాక పక్షంగానే వుంది దానికి మంత్రివర్గ నిర్మాణావకాశమిస్తే, ఇతర పక్షాల నుంచి మరికొందరు వచ్చి కాంగ్రెసులో చేరవచ్చు కాని, ఇది పార్టీమార్పు పద్ధతిని ప్రోత్సహించడమే అయ్యేది ఆ విధంగా పార్టీ మారివచ్చిన వారితో మంత్రివర్గాన్ని ఏర్పరిస్తే హర్యానాలో, మరికొన్ని రాష్ట్రాలలో జరిగిన ప్రహసనమే పంజాబులో కూడా జరిగేది ఇదంతా ఆలోచించి చివరికి కాంగ్రెసు మంత్రివర్గ నిర్మాణానికి వైముఖ్యం వహించడమే మంచిదైంది.

ఇదివరలో శ్రీ గుర్నాంసింగ్ తన మంత్రివర్గం రాజీనామాను సమర్పిస్తూ, శాసన సభను రద్దుచేసి రాష్ట్రపతిపాలనను విధించాలని సిఫారసు చేసినప్పుడే ఆ విధంగా చేస్తే బాగుండేది. ఈ తొమ్మిది నెలలపాటు గిల్ మంత్రివర్గ ప్రహసనం జరగకుండా వుండేది. అప్పుడు అలా చేయకుండా తొమ్మిదినెలల తరవాత అదే పని ఇప్పుడు చేయడం జరుగుతున్నది. ఏమైనా, ఇన్నాళ్లకు సరియైన నిర్ణయమే జరగడం సంతోషించవలసిన విషయమే కొన్నాళ్లపాటు రాష్ట్రపతిపాలన కొనసాగితే రాష్ట్రపరిపాలన కుదుట పడుతుంది. రాష్ట్ర రాజకీయాలు కూడా కుదుట పడతాయి.

వింతవాదం

దురాక్రమణ ఏ దేశం చేసినా దురాక్రమణే.

అన్యాయం ఎవరు చేసినా అన్యాయమే అంతేకాని, న్యాయాన్యాయాలు, ధర్మాధర్మాలు వ్యక్తులనుబట్టి మారవు

అందువల్లనే, మొన్న చెకొస్లొవాకియాపై రష్యా దురాక్రమణను దాని అభిమానులు సయితం సమర్థించలేకపోతున్నారు కాకపోతే, కొందరు పైకి నిరసిస్తే, మరికొందరు లోలోన బాధపడుతున్నారు. కాని, కమ్యూనిస్టు ప్రపంచంలో ఏర్పడిన రెండు రాజ్యకూటాలలోను చైనా కూటానికి చెందిన శ్రీ నంబూద్రిపాద్‌కు (ఆయనను కూడా పీకింగ్ రేడియో అప్పుడప్పుడు దుయ్యబడుతున్నదనుకోండి) చెకొస్లొవాకియాను సోవియెట్ రష్యా ఆక్రమించడం సక్రమంగాను, సమంజసంగాను వున్నది.

సామ్రాజ్యవాదులతో కలిసి చెకొస్లొవాకియా నాయకులు విప్లవ వ్యతిరేకంగా ఏర్పడ్డారట! వారు సోషలిస్టు వ్యవస్థకే ముప్పు తెస్తున్నారట! అందువల్ల, ఈ ఆక్రమణ చేయకపోతే రష్యా తన ధర్మాన్నే విస్మరించినట్టు అయ్యేదట!

ఇవి నంబూద్రిపాద్ సూక్తులు ఔను, మరి! కుక్కను చంపదలచుకుంటే, దానికి పిచ్చి ఎక్కిందని బూకరించాలని సామెత లేదా! చెకొస్లొవాకియాను ఆక్రమించదలచుకున్నప్పుడు అది సామ్రాజ్యవాదులతో "షరీక్" అయిందని ఆరోపించక తప్పుతుందా?

చెకొస్లొవాకియా ఆక్రమణపై మొన్న శ్రీ నంబూద్రిపాద్ త్రివేంద్రంలో చేసినప్రకటనలో మరొక వింత వాదం వున్నది. ఒక సోషలిస్టు దేశం సామ్రాజ్యవాదంతో చేతులు కలుపుతున్నప్పుడు దానిపై మరొక సోషలిస్టు దేశం సాయుధ జోక్యం చేసుకోవచ్చునట! ఇదే సూత్రంపై వియత్నాంలో అమెరికా జోక్యాన్నిగాని, మరొక దేశం జోక్యాన్నిగాని విమర్శించే హక్కు ఎవరికైనా ఎలా వస్తుంది? ఇదే సిద్ధాంతం ప్రకారం ఒక ప్రజాస్వామిక దేశం కమ్యూనిస్టు దేశంగా మారకుండా ప్రజాస్వామిక రాజ్యాలు సాయుధ జోక్యం కలిగించుకోవచ్చుగదా! అలా జరిగితే, శ్రీ నంబూద్రిపాద్ అది దురాక్రమణ అని నిరసించరా?

ఏ దేశానికి ఆ దేశం తన యిచ్ఛవచ్చిన విధానాలను అనుసరించడానికి స్వేచ్ఛ లేకపోతే, ఇక "జాతీయ స్వాతంత్ర్యం" అనే పదానికి అర్థమేమిటి? చిన్న రాజ్యాలు ఏదో అగ్రరాజ్యానికి శాశ్వతంగా ఉపగ్రహంగా వుండవలసిందేనా? ఉత్తర వియత్నాం ప్రజాస్వామిక రాజ్యాల మధ్య వున్నది కాబట్టి, అక్కడి కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని తొలగించి, దానిలో తన కీలుబొమ్మ ప్రభుత్వాన్ని నెలకొల్పడానికి దాని పరిసర రాజ్యం ఏదైనా ప్రయత్నిస్తే, అది సమంజసం కాగలదా? శ్రీ నంబూద్రిపాద్ సిద్ధాంతం ప్రకారం అలాంటి చర్య సమర్థనీయమే కదా?

కాని, ఇలాంటి వాదాన్ని అటు అమెరికా చేసినా, ఇటు రష్యా చేసినా అది వితండవాదమే కాగలదు కాని ఏ మాత్రం ఇంగిత జ్ఞానం వున్నవారినైనా సంతృప్తిపరచజాలదు

వియత్నాంలో అమెరికా చేసినా, చెకొస్లొవాకియాలో రష్యా చేసినా దురాక్రమణ దురాక్రమణే. దాన్ని ఖండించడం స్వేచ్ఛాప్రియులందరి విధి; ప్రజాస్వామ్యవాదు లందరి ధర్మం. అలాకాక, దురాక్రమణను మసి పూసి మారేడు కాయ చేస్తే, అది దురాక్రమణ కాకుండా పోతుందా?

స్పీకర్లకు పార్టీ సభ్యత్వంలోని మంచిచెడ్డలు

శాసనసభ సభాపతి పదవికి స్వతంత్ర వ్యక్తి అనగా రాజకీయ అభ్యర్థిగా కాక సొంతహోదాలో ఎన్నికయ్యే సభ్యుణ్ణి అభ్యర్థిగా నిలబెట్టే సంప్రదాయాన్ని రూపొందించవలసిన బాధ్యత కాంగ్రెసు పార్టీకి వున్నదని లోకసభ మాజీ సభాపతి శ్రీమాన్ మావలంకర్ అనంతశయనం అయ్యంగార్ అంటున్నారు. సభాపతిగా ఎన్నిక కాగానే రాజకీయ పక్షాలలో ఆ సభ్యుని సంబంధాలు తెగతెంపులు కావాలని శ్రీ అయ్యంగార్ అభిప్రాయపడుతున్నారు.

ఇండియా వంటి దేశంలో ఈ సంప్రదాయం వచ్చేస్తుందా? పాశ్చాత్య పార్లమెంటేరియన్ ఒకడు ఇలా అంటున్నారు: "సభాపతిగా ఎన్నికయ్యే వ్యక్తిని రాజకీయ పక్షంలో సభ్యత్వానికి రాజీనామా యిచ్చినంతమాత్రాననే ఆ రాజకీయ పక్షం పట్ల అతనికి అభిమానం లేకుండా పోతుందా? ఒక రాజకీయ పక్షంలో సభ్యుడుగా వుంటూ ఒక సమస్యగురించి నియమ నిబంధనల ప్రకారం నిర్ణయమివ్వడం సాధ్యపడదనడం మానవ వివేక శక్తిని కించపరచడం కాదా? సభాపతిగా ఎన్నికయిన వ్యక్తికి రాజకీయాలతో సంబంధం వుండరాదనడం-రాజకీయ సన్యాసం పుచ్చుకొనవలసిందిగా సలహా ఇవ్వడమే కదా? తన నియోజకవర్గంలోని ప్రజలతో అయిదు సంవత్సరాలు ఎట్టిసంబంధంలేని అభ్యర్థిని అనియోజకవర్గంలోని వోటర్లు మరొకసారి ఎందుకు ఎన్నుకోవాలి?"

"మన ఆలోచనలలో మార్పు రావాలి. అదే తాత్విక విప్లవం. ప్రజాస్వామిక దృక్పథంలేని దేశంలో ప్రజాస్వామ్యం బ్రతకదు. ప్రజాస్వామిక దృష్టి అనగా, వాస్తవాలకు దగ్గరగా ఉండే పద్ధతి. ఇచ్చిపుచ్చుకునే పద్ధతి అనేవారు ఎం. ఎస్. రాజు.

శ్రీ ఎస్. బి. ఆదిత్యన్ మద్రాస్ శాసనసభ సభాపతి పదవికి రాజీనామా చేస్తూ-కొన్ని అభిప్రాయాలను ప్రకటించారు. బారిస్టరు, పత్రికా రచయిత అయిన శ్రీ ఆదిత్యన్ ప్రస్తావించిన అంశాలు రాజ్యాంగసంబంధమైనవి. వీటిని పరిశీలించి సమాధానాలు రూపొందించదగిన అంశాలు.

(1) సభాపతిగా ఎన్నికయ్యే వ్యక్తి తన నియోజకవర్గంలో పర్యటించి, రాజకీయ కార్యకలాపాలలో పాల్గొనే అవకాశం లేకపోతే, ఆ అభ్యర్థి రాజకీయంగా చెబ్రతినడా? (2) శాసనసభాపతి నియోజకవర్గంలో ఇతర రాజకీయ పక్షాలు ప్రచారం చేయవచ్చునా? సభాపతి అనే దొక పదవి. శాసన సభలో జరిగే చర్చలు నియమ నిబంధనల ప్రకారం జరిగేటట్టు చూడవలసిన "పెద్ద మనిషి" సభాపతి.సభ బయట సభాపతి కూడా ఇతర పార్టీ సభ్యులందరివలెనే వ్యవహరించితే తప్పేమిటి? అలా వ్యవహరించే హక్కు సభాపతికి లేదా? (4)

శ్రీ
వి. ఎస్.
అవధాని

సభాపతి నియోజకవర్గంలో ఇతర రాజకీయ పక్షాలవారెవరు పోటీ చెయ్యరాదనే సంప్రదాయం మన దేశంలో లేదు. అటువంటప్పుడు రాజకీయ ప్రచారాది కార్యకలాపాలలో సభాపతి పాల్గొనరాదనడంలో అర్థమేమిటి? (5) శాసనసభలో మెజారిటీ బలమున్న పార్టీ అండతో సభాపతిగా ఎన్నికయ్యే అభ్యర్థి నిష్పక్షికంగా వ్యవహరించడమంటే అర్థమేమిటి? (6) ఒక పార్టీ సభ్యుడుగా వుండున్నంత మాత్రాననే సభాపతి న్యాయమయిన నిర్ణయాలు నివ్వలేదనడం మానవ వివేక శక్తిని కించపరచడం కాదా?

మనం అనుసరిస్తున్నదిపార్టీ పార్లమెంటరీ ప్రజాస్వామ్యం. ప్రత్యక్ష ప్రజాస్వామ్యం కాదు. సభాపతిగా ఉండడమా? పార్టీ కార్యకలాపాలలో పాల్గొనడమా? అనే ప్రశ్న ఎదురయినప్పుడు-పార్టీ కార్యకలాపాలలో పాల్గొనడమే సమంజసమని నిర్ణయించుకొన్నానని శ్రీ ఆదిత్యన్ అన్నారు. ఇందులో తప్పేమిటో నిజ్జాలు వివరించాలి, లేదా సభాపతి పదవికి ఇండిపెండెంట్ అభ్యర్థిని ఎన్నుకొనే సంప్రదాయాన్ని రూపొందించుకోవాలి. అంతేగాని, పార్టీలు లేనిదే పార్లమెంటరీ ప్రజాస్వామ్యం సాధ్యంకాదని ఒక చెంప ప్రబోధించుతూ సభాపతి పార్టీల కతీతంగా వ్యవహరించాలని మరొక చెంప చప్పుడులో సాగవేమి ఉండదు. బ్రిటన్‌లో అలా జరిగింది, మరొక దేశంలో ఇలా జరిగింది అని ప్రచురించి ప్రయోజనం లేదు. ఆయా దేశాలలో రాజకీయ, సాంఘిక పరిస్థితులకు, మనదేశంలో రాజకీయ, సాంఘిక పరిస్థితులకు పోలికలేదు. ఆదేశాలలో విజయవంతంగా నడిచేసిన పద్ధతులు మన దేశంలో కూడా విజయవంతమై తీరాలనే నిబంధనేమీలేదు.

"న్యాయమూర్తి పదవి వంటిది సభాపతి పదవి. పార్టీ సభ్యత్వం లేకపోతే సభాపతి పదవికి అర్హత లేదనే వాదం సరియైనదా?

చెకోస్లోవాకియా రాజధానిలో చెదురుమదురుగా కాల్పులు

ప్రాగ్, ఆగస్టు 21— సోవియెట్ సేనలు, మరి నాలుగు కమ్యూనిస్టు దేశాల సేనలు విమానాలతోను, టాంకులతోను చెకోస్లోవాకియాలో ప్రవేశించిన తరువాత కొద్ది గంటలలోనే కాల్పులు జరిగిన సంఘటనలో అనేకమంది వ్యక్తులు మరణించినట్టు తెలుస్తున్నది.

సోవియెట్ పార్టీ బ్యూరోను కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యాలయాన్ని ముట్టడించారు. లిబరల్ కమ్యూనిస్టుల అధినాయకుల్ని అంతమొందించగలమని వారు బెదరించారు. "వార్సా కూటమి దేశాలు చెకోస్లోవాకియాను ముట్టడించి"నట్టు ప్రాగ్ రేడియో ప్రకటించింది.

పార్టీ నాయకులు అలెగ్జాండర్ డ్యూబ్‌చెక్, ప్రెసిడియంలోను ఇతర సభ్యులను కూడా ఆ భవనంలోనే నిర్బంధించారు. అయితే పార్టీ కార్యదర్శి సెక్రెటరీ విసార్‌ను చెకోస్లోవాకియా పోలీసు కేంద్ర కార్యాలయానికి తీసుకొనివెళ్ళారు.

ప్రజలు ఓర్మితోను, శాంతంతోను వ్యవహరించవలసిందిగా చెకోస్లోవాకియా నాయకులు విజ్ఞప్తి చేశారు. అయితే అక్కడక్కడ కాల్పులు జరిగినట్టు వార్తలందాయి. అమెరికన్ ఎంబసీవద్దకూడా కాల్పులు జరిగాయి.

ప్రాగ్‌లో పరిస్థితి

ప్రెసిడెంట్ లుడ్విక్ స్వోబోడా కూడా నిర్బంధంలో వున్నట్టు చెకోస్లోవాకియా ప్రెసిడెంట్ కార్యాలయం ధ్రువీకరించింది.

విదేశాంగ కార్యాలయాలు, ఇతర మంత్రిత్వశాఖల కార్యాలయం, సోవియెట్ టాంకులు చుట్టుముట్టినవి.

ప్రాగ్ విమానాశ్రయంలో మొత్తం ట్రాఫిక్‌ను రద్దుచేశారు.

బ్రాటిస్లావాలో సోవియెట్ సేనలు

స్లొవాక్ రాజధాని బ్రాటిస్లావానుఆయిదు వార్సాకూటమి దేశాల సేనలు ఆక్రమించుకొన్నవి.

నగరంలోని అన్ని వీధులలో సోవియెట్ టాంకులు, ఆయుధాలతో నిండివున్న కార్లు, ఇతర వాహనాలు దారులుతీరి వున్నవి. నగరంలోని అన్ని కీలక ప్రాంతాలను వార్సా కూటమి దేశాల సైనికులు ఆక్రమించుకున్నారు.

వేలాది మంది పౌరులు నగరంలోని మెయిన్ స్క్వేర్ వద్ద గుంపులో గూడి శాంతియుతంగా ప్రదర్శనలు జరిపారు.

"అమెరికన్లు దయత్నాంనుంచి పైదొలగాలి, అడ్డిదంగా చెకోస్లోవాకియానుంచి సభ్యులు పైదొలగాలి" అని వారు పెద్దగా నినాదాలు చేశారు.

మాస్కో ప్రకటన

సోషలిస్టు వ్యవస్థకు ఏర్పడిన ప్రమాదాన్ని తొలగించవలసిందిగా చెకోస్లోవాకియా నాయకులు సోవియెట్, పోలేరియా, పోలిష్, తూర్పు జర్మనీ, హంగరీ సేనలను అహ్వానించినట్టు సోవియెట్ ప్రభుత్వం నేడు మాస్కోలో అధికార రీత్యా ఒక ప్రకటన చేసింది

పార్టీలో తిరుగుబాటు; మాస్కో వివరణ

ప్రాగ్‌లో నిన్న తిరుగుబాటు జరిగిందని, చెకోస్లోవాకియా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి అలెగ్జాండర్ డ్యూబ్‌చెక్‌ను పదవీచ్యుతుడిని చేసి, అతని లిబరల్ అధినాయకత్వాన్ని తొలగించి ఆ స్థానే సోవియెట్ సేనలను ఆహ్వానించిన నాయకులను ప్రతిష్ఠాపించినట్టు మాస్కో లో అనధికార వార్తలు తెలుపుతున్నవి.

డ్యూబ్‌చెక్, ఆయన సహచరులు పార్టీ సెంట్రల్ కమిటీ భవనంలో సమావేశమైన తరుణంలో, సోవియెట్ సేనలు దాపిచుట్టుముట్టినట్టు మాస్కోనుంచి అందిన వార్తలు తెలుపుతున్నవి.

డ్యూబ్‌చెక్ లేకుండా సెంట్రల్ కమిటీ ప్లీనరీ సమావేశం

ప్రాగ్, ఆగస్టు 21— పార్టీ ప్రథమ కార్యదర్శి అలెగ్జాండర్ డ్యూబ్‌చెక్ తక్కిన ముగ్గురు ప్రెసీడియం సభ్యులు లేకుండానే, నేటి రాత్రి సెంట్రల్ కమిటీ ప్లీనరీ సమావేశం జరగగలదని ప్రాగ్ రేడియో నేడు ప్రకటించింది.

అరబ్ నాయకుల ఆగ్రహం

కయిరో, ఆగస్టు 21— ఆయుధ సహాయం కోసం సోవియెట్ యూనియన్ పై ఆధారపడిన పెక్కు ప్రభుత్వాలు అధికార రీత్యా ఎట్టి వ్యాఖ్య చేయకపోయినప్పటికి, చెకోస్లోవాకియాపై సోవియెట్ దాడిపట్ల అరబ్ దేశాలలోని పలువురు నాయకులు ఆగ్రహం వెలిబుచ్చారని పి.టి.ఐ. విలేకరి శ్రీ లాజరస్ తెలియజేస్తున్నారు.

ఇటాలియన్ కమ్యూనిస్టు పార్టి ప్రకటన

రోమ్, ఆగస్టు 21— "చెకోస్లోవాకియాపై సైనిక దాడి సమర్థనీయం కా"దని ఇటాలియన్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యాలయం నేడు ప్రకటించింది. ప్రాగ్ ప్రభుత్వానికి తన మద్దతును ఇటాలియన్ కమ్యూనిస్టు పార్టీ పునరుద్ఘాటించింది.

చెకోస్లోవాకియాలో కొత్త రేడియో స్టేషన్

మాస్కో, ఆగస్టు 21— చెకోస్లోవాకియా లోపల ఒక కొత్త రేడియోస్టేషన్ "లటావా" పేరుతో కార్యక్రమాలను ప్రసారం చేస్తున్నట్టు సోవియెట్ వార్తా సంస్థ "టాస్" నేటి ఉదయం ప్రకటించింది.

ఈ రేడియో కేంద్రం దేశంలోని ప్రస్తుత పరిస్థితిని గురించి ముఖ్యమైన వ్యాఖ్యానాన్ని, వార్తలను ప్రసారం చేయగలదని టాస్ ప్రకటించింది.

ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీ విస్మయం

పారిస్, ఆగస్టు 21— చెకోస్లోవాకియాను సోవియెట్ ముట్టడించడంపై ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీ తన విస్మయాన్ని, అసమ్మతిని వ్యక్తంచేసింది.

చెకోస్లోవాకియా జర్నలిస్టుల యూనియన్ విజ్ఞప్తి

దేశంలో "పురోగామియైన సంప్రదాయాల"కు విధేయులుగా వుండవలసిందిగా యూనియన్ సభ్యులకు చెకోస్లోవాకియా జర్నలిస్టుల యూనియన్ నేడొక ప్రకటనలో విజ్ఞప్తిచేసింది.

ప్రాగ్ టెలివిజన్ ప్రకటన

"అక్రమించుకున్న వేపలనుంచి ఉత్తర్వుల మేరకు వెంటనే ప్రసారాలను నిలిపివేయవలసిందిగా తమ డైరెక్టర్ జనరల్‌నుంచి తమకు ఆదేశాలు అందినట్టు ప్రాగ్ టెలివిజన్ వ్యాఖ్యాత ప్రకటించారు.

బ్రిటిష్ నాయకుల విస్మయం

చెకోస్లోవాకియాలో హఠాత్తుగా సంభవించిన పరిణామాలవల్ల పశ్చిమ బరోపా నాయకులు నేడు "విస్మయం" ప్రకటించారు.

హైదరాబాద్‌లో పోలీసుల కాల్పులు

(1 వ పేజీ తరువాయి)

ర్షంలో గందరగోళం జరిగింది.

ప్రదర్శకులను చెదరగొట్టడానికి పోలీసులు గాల్పులాయ ప్రయోగం చేశారు. [illegible] పొడవగా పోలీసులు కాల్పులు జరిపారు.

కత్తిదెబ్బ తిన్న పోలీసు ఇన్‌స్పెక్టరుకు ప్రమాదం లేదు.

కర్ఫ్యూలిత ప్రాంతంలో విషేధాజ్ఞలు జారీ చేయబడ్డాయి.

కాల్పులకు ముందు 44 బాష్పవాయు బుడ్లను ప్రయోగించినట్టు. మధ్య మధ్య లాఠీచార్జీ చేసినట్టు. అనంతరం కాల్పులు జరిపినట్టు తెలుస్తున్నది.

ఇందులో అయిదుగురికి గాయాలు తగిలినాయి.

గాయపడినవారిలో ఒక సబ్ ఇన్‌స్పెక్టరు, ఒక హెడ్ కానిస్టేబుల్, ముగ్గురు పోలీసులు రాళ్ళు దువ్వడంలో దెబ్బలు తిన్నారు.

రెండు లారీలలో వస్తున్న దుండగులను చెదరగొట్టే సందర్భంలో డిటెక్టివ్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ రామచంద్రరావును వెనుక నుంచి ఎవరో పొడిచారు.

గాయపడినవారిలో పోలీసులలో సహా 14 మందిని ఆస్పత్రిలో చేర్చారు. 15 మందికి అవుట్ పేషంట్లుగా చికిత్స జరుగుతున్నది.

ఈ సాయంత్రం వరకు 20 మందిని అరెస్టు చేశారు.

ఒక వ్యక్తిని ఎవరో పొడిచి చంపివేసినట్టు మృతదేహం ఉస్మానియా ఆస్పత్రికి ఎదురుగా వున్న వంతెనలకు సమీపంలోని రోడ్డుమీద పడివున్నట్టు తెలుస్తున్నది.

గుర్తుతెలియని "దాదా" అనే ఒక వ్యక్తి మృతదేహాన్ని తీసుకొని పోవడంతో ప్రారంభమైంది.

"దాదా" అనే పాత నేర స్తుని మూడు కోణాల క్రితం ఎవరో పొడిచి వేశారు. ఆ వ్యక్తి ఈ ఉదయం ఉస్మానియా ప్రభుత్వ ఆస్పత్రిలో మరణించాడు.

దుండగులు మూడు లారీలలో వచ్చారు.

ఒక ప్రత్యక్షసాక్షి కథనం ప్రకారం పోలీసులు దుండగులను అత్యంత సమర్థవంతంగా చెదరగొట్టారని, అయినా వీధి దీపాలకు, హోటళ్ళ దుకాణాలకు చెందిన గాజు కిటికీలకు రాళ్ళ విసరివేత వలన నష్టం వాటిల్లినదని తెలుస్తున్నది.

అఫ్‌జల్ గంజ్, ఉస్మాన్ గంజ్, నాంపల్లి ప్రాంతాలలోని వీధిదీపాల స్తంభాలకు నల్లబండాలు కట్టబడివున్నాయి. పరిస్థితి ఉద్రిక్తంగానే వున్న ఎటువంటి పరిణామాన్ని అయినా ఎదుర్కొనేందుకు పోలీసులతో సర్వసన్నద్ధులై వున్నారు.

మృత దేహాన్ని తరువాత వారి బంధువులకు అప్పగించారు. బంధువులు ఆ మృత దేహాన్ని పటిష్టమైన సాయుధ బందోబస్తుతో తమ గ్రామానికి తీసుకొని వెళ్ళారు.

ఉస్మానియా అనువత్రి సమీపంలో రోడ్డుపై కమగొన్న మృతదేహం ఒక బిచ్చగానిదిగా గుర్తించారు. అతను స్వాభావిక మరణం పొందాడని, అంతేకాని వదంతులలో చెప్పబడుతున్న మాదిరిగా కత్తిపోటువల్ల మరణించలేదని పోలీసులు తెలియజేశారు.

"దురదృష్టకరం"

→

చెక్ పరిణామాలపై శ్రీ నిజలింగప్ప వ్యాఖ్య

న్యూఢిల్లీ, ఆగస్టు 21— చెకోస్లోవాకియాలో పరిణామాలు "అత్యంత దురదృష్టకరమైనవి" అని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప అన్నారు.

అగ్నిపరీక్షకు గురిఅవుతున్న చెక్‌ప్రజల పట్ల తమకు సానుభూతి కలదని ఆయన చెప్పారు.

లోకసభలో నేడు ప్రధాని చేసిన ప్రకటనను అమోదిస్తూ, ఈ అభిప్రాయాన్ని ప్రజలందరూ అమోదించగలరని తాను గట్టిగా విశ్వసిస్తున్నట్టు శ్రీ నిజలింగప్ప చెప్పారు.

మార్క్సిస్టు పార్టీ వైఖరి

కలకత్తా, ఆగస్టు 21— ప్రపంచ శాంతికి ప్రమాదం నానాటికి పెరుగుతున్నదని, ప్రపంచ శాంతి పరిరక్షణకు కృషికి అధిక ప్రాధాన్యం యివ్వవలసిన సమయం ఆసన్నమైనదని మార్క్సిస్టు పార్టీ పేర్కొన్నది.

మాస్కో చర్యకు శ్రీ నంబూద్రిపాద్ మద్దతు

త్రివేంద్రం, ఆగస్టు 21— ఒక సోషలిస్టు దేశంలో విప్లవ విరోధక శక్తులు, విదేశ పెట్టుబడిదారీ శక్తులతో లాలూచీ అయి, సోషలిస్టు వ్యవస్థకే ముప్పుతెచ్చే ఉట్టు ప్రవర్తించినప్పుడు సోషలిస్టు దేశాలు జోక్యం చేసుకొనాలని కేరళ మార్క్సిస్టు ముఖ్యమంత్రి శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్ అన్నారు.

హంగరీలో కూడా ఇలాగ జరిగినదని శ్రీ నంబూద్రిపాద్ అన్నారు.

చెకోస్లోవాకియాలో సోవియెట్ సేనల జోక్యం ప్రస్తావిస్తే ఆయన పై విధంగా అన్నారు.

హైదరాబాద్‌లో ఉభయ కమ్యూనిస్టు పార్టీల మౌనం

హైదరాబాద్, ఆగస్టు 21— చెకోస్లోవాకియాలో సోవియెట్ సేనం ప్రవేశంపై ఇక్కడ మితవాద కమ్యూనిస్టు పార్టీ, అతివాద కమ్యూనిస్టు పార్టీ నాయకులు ఎట్టి వ్యాఖ్య చేయలేదు.

అయితే మితవాది కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధి మాట్లాడుతూ త్వరపడి తాము నిర్ణయాలు చేయబోమని, వాస్తవ విషయాలు [illegible] తెలుసుకొనవలసి వున్నదని అన్నారు.

"రష్యన్ లారా తిరిగిపొండి!"

చెక్ పౌరుల నినాదాలు

ప్రాగ్, ఆగస్టు 21— వందలాది చెకోస్లోవాకియా పౌరులు నేడు వెన్సెస్లాస్ స్క్వేర్ వద్ద గుమిగూడి రష్యన్ సేనలను, టాంకులను విరోధించారు.

"రష్యన్‌లారా! మీరు మీ దేశానికి తిరిగి వెళ్ళండి"అని వారు బిగ్గరగా నినాదాలు చేశారు.

రక్తపాతం జరగకూడదన్న ఉద్దేశమైన ఆదేశాలు జారీ చేసినందువల్ల రష్యన్లు అక్కడే కొంతసేపు ఆగిపోయారు. తమ దేశాన్ని విడిచి వెళ్ళిపోవలసిందిగా రష్యన్లకు విజ్ఞప్తిచేసే నిమిత్తం ఎలుపురు చెకోస్లోవాకియన్ పౌరులు టాంకులపైకి ఎగబ్రాకారు.

చెకోస్లోవాకియా జండాలతో అలంకరింపబడిన అనేక ట్రక్కులునిండా చెక్ పౌరులు ప్రాగ్ వీధులలో ఊరేగింపు జరిపారు "వార్సా కూటం దేశాల సేనలను వెంటనే చెకోస్లోవాకియా నుంచి ఉపసంహరించాలి" అని వారు బిగ్గరగా నినాదాలు చేశారు.

రష్యన్ సేనలు ప్రాగ్ నగర వీధులలో స్వైర విహారం చేస్తున్న తరుణంలో, "రష్యన్ సేనలను కవ్వింపవద్దు. అందువల్ల ఎట్టి ప్రయోజనం లేదు" అని ప్రాగ్ నగరం వెలువల కొత్తగా ఏర్పాటు చేసిన రేడియో చెక్ పౌరులకు విజ్ఞప్తి చేసింది.

"రష్యా సేనలను వెంటనే ఉపసంహరించాలి"

భద్రతాసంఘంలో చెక్ ప్రతినిధి అభ్యర్థన

చెకోస్లోవాకియా సంఘటనలపై చర్చకు కౌన్సిల్ సమ్మతి

న్యూయార్క్, ఆగస్టు 22—

సోవియెట్ సైన్యాలు తమ భూభాగంపై తిష్టవేయడంపట్ల నేడు చెకోస్లోవాకియా భద్రతాసంఘంలో లాంఛనప్రాయంగా నిరసన తెలిపించి "ఎట్టి జాప్యం లేకుండా"సోవియెట్ సైన్యాలను ఉపసంహరించాలని ప్రాగ్ కోరింది

చెకోస్లోవాకియా సంక్షోభం గురించి భద్రతా సంఘంలో చర్చించకుండా విరోధించడానికి రష్యా చేసిన ప్రయత్నాలు విఫలమయిన తరువాత చెకోస్లోవాకియా లాంఛనంగా రష్యా చర్యపై నిరసన తెలిపింది.

అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, కెనడా, డెన్మార్క్ మున్నగుదేశాలు చెకోస్లోవాకియా సంఘటనలను గురించి చర్చించాలని, అందుకు భద్రతా సంఘం తక్షణ సమావేశం జరగాలని పట్టుబట్టాయి.

చెకోస్లోవాకియా ప్రతినిధివర్గంలో ఒక సభ్యుడు దాంబర్‌లో కూర్చున్నప్పటికి చర్చలో పాల్గొనడానికి అనుమతి ఇవ్వవలసిందిగా మాత్రం కోరలేదు. అదే విధంగా ఈ సమస్యతో సంబంధం వున్న ప్రతినిధిగా ఆహ్వానంకూడా అందలేదు.

రష్యా ప్రతినిధి మాలిక్ ముందుగా ప్రసంగిస్తూ, చెకోస్లోవాకియా ప్రభుత్వం అభ్యర్థన మేరకు తాము జోక్యం కలుగచేసుకోవలసివచ్చింది. [illegible] వాదించారు.

మాడవ ప్రపంచ యుద్ధ ప్రమాదం

మూడవ ప్రపంచ యుద్ధం ప్రజ్వరిల్లకుండా నివారించడానికి రష్యా, వార్సా సంధి రాజ్యాలు చర్య గైకొన్నవని, యూరప్‌లో "సామ్రాజ్యవాదుల" చర్యల దృష్ట్యా మూడవ ప్రపంచయుద్ధం చెలరేగే ప్రమాదం ఏర్పడిందని మాలిక్ వాదించారు.

చెకోస్లోవాకియాలో ప్రవేశించిన కమ్యూనిస్టు సైన్యాలు "పవిత్రమైన కర్తవ్య నిర్వహణలో" వున్నట్టు ఆయన అభివర్ణించారు.

అజెండాలో చెకోస్లోవాకియా సంక్షోభం గురించి చర్చించే అంశాన్ని చేర్చకుండా రష్యా ప్రతినిధి తీవ్రప్రయత్నం చేసినప్పటికీ అధిక సంఖ్యాపరులు అందుకు సమ్మతించడంలేదని గుర్తించి, ఈ సమస్యపై ఓటు తీసుకొనకుండా మానాలని కృషి చేశారు.

అయినప్పటికి ఈ సమస్యను అజెండాలో చేర్చాలనే ప్రతిపాదనకు అనుకూలంగా 13 ఓట్లు వచ్చాయి.

చెకోస్లోవాకియా ప్రతినిధి ప్రకటన

చెకోస్లోవాకియా సంక్షోభంపై ఓటు తీసుకొన్న తరువాత చెకోస్లోవాకియా ప్రతినిధి మాట్లాడుతూ తమ దేశాన్ని విదేశ సైన్యాలు ఆక్రమించుకొనడంపట్ల తమ దేశ నాయకుల నిరసనను తెలిపారు.

"రష్యా జోక్యాన్ని మేము కోరలేదు"

రష్యాజోక్యాన్ని డూబ్‌చెక్ ప్రభుత్వంలో

(మిగతా 4 వ పేజీలో)

రష్యన్ ఎంబసీవద్ద ఎం.పి.ల అరెస్టు

న్యూఢిల్లీ, ఆగస్టు 22—

సోవియెట్ యూనియన్ దౌత్య కార్యాలయం ముందు నిన్న, నేడు మొత్తం 15 మంది పార్లమెంటు సభ్యులను పోలీసులు అరెస్టు చేసినందుకు నేడు లోకసభలోను, రాజ్యసభలోను అనేకమంది సభ్యులు తమ తీవ్ర నిరసనను తెలియజేశారు.

చెకోస్లోవాకియాలో రష్యా, ఇతర కమ్యూనిస్టు దేశాలు సాయుధ జోక్యం కలిగించుకున్నందుకు నిరసనగా రష్యా దౌత్య కార్యాలయం ముందు ప్రదర్శనలు జరిపినందుకు ఆ అరెస్టులు జరిగాయి

అరెస్టు అయిన వారిలో శ్రీ రామ్ సేవక్ యాదవ్, శ్రీ మధులిమాయె, శ్రీ లకప్ప, శ్రీ శివచరణ్ లాలు ఉన్నారు.

ప్రశ్నోత్తరాల సమయం అయిపోగానే లోకసభలో ప్రతిపక్ష సభ్యులు ఈసమస్యను లేవనెత్తి, చాణక్యపురి ప్రాంతంలో విషేధాజ్ఞలు జారీ చేయడం, మరి నాలుగు కమ్యూనిస్టు దేశాల సేనలు విమానాలతోను, టాంకులతోను చెకోస్లోవాకియాలో ప్రవేశించిన తరువాత కొద్ది గంటలలోనే కాల్పులు జరిగిన సంఘటనలో అనేకమంది వ్యక్తులు మరణించినట్టు తెలుస్తున్నది.

స్వోబోడా అరెస్టు

ప్రాగ్, ఆగస్టు 21— ప్రెసిడెంట్ లుడ్విక్ స్వోబోడాను అరెస్టుచేసినట్టు ప్రాగ్ రేడియో నేడు ప్రకటించింది.

ప్రెసిడెంట్ స్వోబోడా విజ్ఞప్తి

ప్రాగ్, ఆగస్టు 21— సోవియెట్ దాడి విషయమై తా విప్పుడే ఎట్టి వివరణ చెప్పజాలనని, ప్రస్తుత పరిస్థితులలో శాంతియుతంగా వ్యవహరించాలని చెకోస్లోవాకియా ప్రజలకు ప్రెసిడెంట్ లుడ్విక్ స్వోబోడా నేడు ప్రాగ్ రేడియోలో ప్రసంగిస్తూ, విజ్ఞప్తిచేశారు.

భారతీయ కాలమానం ప్రకారం నేటి మధ్యాహ్నం 12.30 గంటలకు చారిత్రాత్మకమైన ప్రెసిడెంట్ స్వోబోడా సందేశాన్ని ప్రాగ్ రేడియో ప్రసారం చేసింది.

"గత కొద్ది గంటల కాలంలో మన దేశంలో మిక్కిలి విషమ పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం వెంటనే ఈ పరిస్థితిపై నేనెట్టి వివరణ చెప్పజాలను"అని స్వోబోడా వివరించారు.

"చెకోస్లోవాకియా సోషలిస్టు రిపబ్లిక్ ప్రెసిడెంట్‌గా బాధ్యతాయుతమైన వ్యక్తిగా ఈ ప్రకటన చేస్తున్నాను."

"గత కొద్దిరోజులుగా వ్యవహరిస్తున్న రీతిగానే క్రమశిక్షణతోను, హుందాగాను ఇప్పుడుకూడా వ్యవహరించాలని, రిపబ్లిక్ అధికారులు తరువాత చర్యలు గైకొనే వరకు విరమించవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

అమెరికన్ ఎంబసీవద్ద కాల్పులు

ప్రాగ్‌లో అమెరికన్ ఎంబసీచుట్టూ భారతీయ కాలమానం ప్రకారం నేటి సాయంత్రం మూడున్నర గంటలకు సోవియెట్ దళాలకు చెకోస్లోవాకియా పౌరులకు సంఘర్షణ ప్రారంభమై ఉధృతంగా కాల్పులు జరిగినట్టు తెలుస్తున్నది.

మాస్కో చర్యపట్ల ఉథాంట్, జాన్సన్, బిలోల నిరసన

న్యూయార్క్, ఆగస్టు 21—

చెకోస్లోవాకియాలో సోవియెట్ జోక్యం పట్ల సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ నిరసన వెలిబుచ్చుతూ, ప్రాగ్ ప్రభుత్వం పట్ల నిగ్రహం ప్రదర్శించాలని రష్యా, తదితర వార్సా కూటం రాజ్యాలకు విజ్ఞప్తిచేశారు.

చెకోస్లోవాకియా నుంచి తమ సేనలను ఉపసంహరించుకోవాలని, రష్యా, తదితర కమ్యూనిస్టు రాజ్యాలకు ప్రెసిడెంట్ జాన్సన్ విజ్ఞప్తిచేశారు.

ఈ సమస్యను ఐక్యరాజ్య సమితిలో లేవనెత్తడం గురించి అమెరికా తన మిత్ర రాజ్యాలలో సంప్రతింపులు జరుపుతున్నదని జాన్సన్ పేర్కొన్నాడు.

చెకోస్లోవాకియాలో సైనిక జోక్యం చేసుకోవడం విచారకరమైన వార్త అని జాన్సన్ అన్నాడు.

వార్సాకూటం రాజ్యాల చర్యలు సమితి ప్రణాళికను ఉల్లంఘించడమేనని జాన్సన్ వ్యాఖ్యానించారు.

ఉథాంట్ నిరసన

చెకోస్లోవాకియాలో సోవియెట్ జోక్యం పట్ల సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ విచారం వెలిబుచ్చుతూ ప్రాగ్ ప్రభుత్వంతో సంబంధాల విషయంలో వార్సా కూటం రాజ్యాలు నిగ్రహంతో వ్యవహరించాలని విజ్ఞప్తిచేశారు.

ఉథాంట్ ప్రాగ్ పర్యటన రద్దు

ఈ వారంలో తన ప్రాగ్ సందర్శన కార్యక్రమాన్ని రద్దుచేసుకొన్నట్టు కూడా ఉథాంట్ ప్రకటించారు.

జనీవాలో జరగనున్న అణ్వస్త్ర రహిత దేశాల మహాసభ, వియన్నాలో జరగనున్న రోడసీ పరిశోధనా కార్యక్రమాల సమావేశానికి హాజరు కాబోనని కూడా ఉథాంట్ తెలియజేశారు.

ప్రెసిడెంట్ టిటో ఖండన

చెకోస్లోవాకియాలో రష్యా సేనల ప్రవేశం చెక్ సోషలిస్టుదేశం సార్వభౌమాధికారాన్ని ఉల్లంఘించడమేనని యుగోస్లావియా ప్రెసిడెంట్ టిటో నేడు విమర్శించారు.

చెక్ ప్రభుత్వం కోరకుండానే ఆ దేశంలో విదేశ సేనలు ప్రవేశించడం తమకు ఆందోళన కలిగించినదని టిటో ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

పరిశ్రమల పట్ల రాష్ట్ర ప్రభుత్వం శీతకన్ను

అన్నపూర్ణ ఫ్లోర్ మిల్స్ ప్రారంభోత్సవ సభలో శ్రీ హరిశ్చంద్రప్రసాద్ విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి

పలమనేరు, ఆగస్టు 21—

పరిశ్రమలకు, పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం సరిగా సహాయ పడడంలేదని, వాటిని నెలకొల్పే విషయంలో అనేక అవరోధాలు కలుగచేస్తున్నారని ప్రముఖ పారిశ్రామికవేత్త, ఆంధ్ర షుగర్సు మేనేజింగ్ డైరెక్టరు శ్రీ ముళ్ళపూడి హరిశ్చంద్ర ప్రసాద్ నేటి సాయంత్రం ఇక్కడి అన్నపూర్ణ ఫ్లోర్ మిల్సును ప్రారంభోత్సవం చేస్తూ పేర్కొన్నారు

పరిశ్రమలను నెలకొల్పినా పారిశ్రామికవేత్తలు ఒక్క అడుగు ముందుకు వేయలేకపోతున్నారని, దానికి కారణం ప్రభుత్వంలో వున్న వ్యక్తులలోగల వ్యక్తిగత విభేదాలనని ఆయన పేర్కొన్నారు.

నాయకులలోగల వ్యక్తిగత విభేదాలే దేశాన్ని సర్వనాశనం చేస్తున్నాయని అన్నారు. తాము గత 16 సంవత్సరాలుగా ఉత్సాహంతో అభివృద్ధిని సాగించి ప్రభుత్వానికి ఆదాయం చేకూర్చినా, తగినంతగా సహాయం పడిపోలేదని, కాస్టిక్ సోడా తయారికి వలయు ముడిపదార్థాలు ప్రభుత్వం సరఫరా చేయక పోవడం బహు శోచనీయమని ఆయన అన్నారు.

యంత్రాల సరఫరా విషయం ప్రస్తావించి, విదేశాలనుంచి విగుమతి చేసుకొనేందుకు రెండు మూడు సంవత్సరాలు పట్టతోందని, ఆలస్యం అయిన కొలదీ వ్యయం అధికమవుతోందని, అయిన తెలియచేశారు.

యువకులకు ఉపాధికలిగించే వృత్తి కళాశాలలు స్థాపించి, పారిశ్రామికరంగా దేశం అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం కృషిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

యువకుల పిలుపును ప్రస్తావించి, వారి ప్రవర్తన ఆందోళనకరంగావున్నదని, వారికి గల అభిలాషలు నెరవేర్చుకోవాలని ఆయన అన్నారు.

నాయకులలోగల వ్యక్తిగత విభేదాలే దేశాన్ని సర్వనాశనం చేస్తున్నాయని అన్నారు. తాము గత 16 సంవత్సరాలుగా ఉత్సాహంతో అభివృద్ధిని సాగించి ప్రభుత్వానికి ఆదాయం చేకూర్చినా, తగినంతగా సహాయం పడిపోలేదని, కాస్టిక్ సోడా తయారికి వలయు ముడిపదార్థాలు ప్రభుత్వం సరఫరా చేయక పోవడం బహు శోచనీయమని ఆయన అన్నారు.

యంత్రాల సరఫరా విషయం ప్రస్తావించి, విదేశాలనుంచి విగుమతి చేసుకొనేందుకు రెండు మూడు సంవత్సరాలు పట్టతోందని, ఆలస్యం అయిన కొలదీ వ్యయం అధికమవుతోందని, అయిన తెలియచేశారు.

యువకులకు ఉపాధికలిగించే వృత్తి కళాశాలలు స్థాపించి, పారిశ్రామికరంగా దేశం అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం కృషిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

యువకుల పిలుపును ప్రస్తావించి, వారి ప్రవర్తన ఆందోళనకరంగావున్నదని, వారికి గల అభిలాషలు నెరవేర్చుకోవాలని ఆయన అన్నారు.

ఆయన సంవత్సరాలు పూర్తయి అన్నపూర్ణ ఫ్లోర్ మిల్సు ప్రారంభోత్సవం చేశామని, నేడు ఫ్లోర్ మిల్లుకు మాత్రం ప్రారంభోత్సవం చేయడానికి అవకాశం కల్పించినందుకు తమ కృతజ్ఞతను వెల్లడించారు.

శ్రీ అక్కినేని నాగేశ్వరరావు సభా రంగంలో వ్యాతి గాంచారని, పారిశ్రామిక రంగంలో కూడా ప్రముఖపాత్ర వహించాలని ఆయన కోరారు.

ఏడు, రక్షక వర్గాల వ్యత్యాసాలు తొలగిపోవాలంటే ప్రతిఒక్కరు శ్రమించి పనిచేయాలని, అప్పుడేదారికి మేలు కలుగుతుందని, రష్యా అదాలతం తప్పనిసరి అవసరమని హెచ్చరించారు.

అన్నపూర్ణ ఫ్లోర్ మిల్సు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కె. వెంకటేశ్వరరావు అతిథులకు స్వాగతంచెప్పి, అధికోత్పత్తిని సాధించడానికి అన్నపూర్ణ పల్వరైజింగ్ మిల్లులు స్థాపించి, పప్పుల ఉత్పత్తి చేశామని, ఫ్లోర్ మిల్లు స్థాపన ద్వారా దేశంలో ఆహార కొరత నివారణకు కృషిచేయగలమని అన్నారు.

మిల్లు వ్యవస్థాపకులు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు, సదధ్యక్షులు "ఆంధ్రజ్యోతి" మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కె. ఎల్. ఎన్. ప్రసాద్‌కు నూతన వస్త్రాలు, సన్మానపత్రం సమర్పిస్తూ, కొందరు గొప్పవారుగా జన్మిస్తారని, కొందరికి గొప్పతనం ఆపాదింపబడుతుందని, కొందరు గొప్పతనాన్ని సాధిస్తారని, శ్రీ కె.ఎల్.ఎన్ ప్రసాద్ ఈమూడవతరానికి చెందినవారని అన్నారు. వయస్సులో చిన్న వారయినా, గొప్పతనములో పెద్దవారని అచిరకాలంలోనే ఆయన సాధించిన విజయాలు రుజువుచేశాయని శ్రీ నాగేశ్వరరావు అన్నారు.

అనంతరం మిల్లుకు ప్రారంభోత్సవం జరిపిన శ్రీ హరిశ్చంద్ర ప్రసాద్‌కు పూలదండలు, నూతన వస్త్రాలుఅందచేసి స్వాగతపత్రం సమర్పిస్తూ, పూర్వదాపూడి ఆయిల్ నమునరించి గ్రామీణ ప్రాంతంలో పారిశ్రామికాభివృద్ధికి, పాటుపడుతానని ఆయన తెలియజేశారు.

మిల్లు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కె. వెంకటేశ్వరరావు శ్రీ అక్కినేని నాగేశ్వరరావును, ఆయన సరిజోడి శ్రీమతి అన్నపూర్ణను పూలమాలలు సమర్పించి నూతన వస్త్రాలు అందచేశారు.

రాష్ట్ర మైనర్ ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ కోట నీలకంఠారెడ్డి, హిందుస్థాన్ బిడి మిల్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ రామచార్, సిమెంటు అల్లాయిస్ కెమికల్ ఇండస్ట్రీస్ తరపున శ్రీ డి. యస్. వర్మ, ఫ్లోర్ కార్పొరేషన్ ప్రాంతీయ మేనేజర్ శ్రీ జి. యస్. పైయిడ్, ఆడిటర్ శ్రీ ప్రద్యుమ్న అనేకులు సందేశాలు పంపారు.

17 లక్షల వ్యయంతో మూడున్నర ఎకరాల విస్తీర్ణంలో అన్నపూర్ణ ఫ్లోర్ మిల్లును పశ్చిమగోదావరి జిల్లాలో పట్టణంలో నిర్మించారు. మెషినరి హంగరీనుంచి దిగుమతి చేశారు. 24 గంటల వ్యవధిలో 30 టన్నుల పప్పు, అటా, బ్రాన్, మైదాలను తయారు చేస్తుంది. మెషినరీకి 9 లక్షల రూపాయలు వ్యయపరచారు.

సిద్ధాంతపరమైన

కమ్యూనిస్టు రాజ్యాలకు ప్రాగ్ హెచ్చరిక

(1 వ పేజీ తరువాయి)

యెట్ కౌన్సిల్ జనరల్ కార్యాలయం పైకి వెళ్ళారు.

ఆక్రమణ సైనిక దళాలకు ఆహారాన్ని సప్లయి చేయాలని విల్సన్‌లోని రేడియో ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

అయితే ఈ రేడియోను కూడా సోవియెట్ సైనికులు ఆక్రమించారు. ఈ రేడియోను స్వాధీన పరచుకొన్న కొద్ది సేపటికి మరొక "రహస్య రేడియో" ప్రసారాలను ప్రారంభించింది.

ప్రాగ్‌లో చెదురు మదురుగా సంఘర్షణలు

ప్రాగ్‌లో సోవియెట్, వార్సా సంధి రాజ్యాల సైనికులతో పౌరులు చెదురు మదురుగా సంఘర్షణ పడుతున్నారు.

కొన్ని వందలమంది ఈ సంఘర్షణలో గాయపడ్డారు.

ఒక ప్రేలుడు సంఘటనలో సోవియెట్ సైనికుడు మరణించాడు.

ప్రాగ్‌లోని వంతెనల వద్ద సోవియెట్ టాంకులు గస్తీవున్నాయి. ప్రాగ్ నగరాన్ని రెండుగా చీల్చే నదిపైవున్న వంతెనపై వెళ్ళడానికి సోవియెట్ సైనికులు పౌరులను అనుమతించడంలేదు.

13 వ శతాబ్దంలో నిర్మించిన చరిత్రాత్మకమైనదార్లెస్ వంతెనపై వివిధ భాషలలో "రష్యన్-వెళ్ళిపొండి" అని వినాదాలు చేశారు.

రష్యన్ సైనికులను చూసి చెక్ పనితలు టంకలో పనికందులను పెట్టుకుని ఏడ్చారు.

1939 గుర్తుకు తెచ్చిన సంఘటన

కొందరు 1939ని గుర్తుకు తెచ్చే సంఘటనగా రష్యా సైనికుల దాడిని అభివర్ణించారు.

కొందరు సోవియెట్ సైనికులు సరదాగా గాలిలోకి తుపాకులు పేల్చడం జరుగుతున్నది.

విదేశాంగ కార్యాలయం వద్ద టాంకులు

విదేశాంగ కార్యాలయంవద్ద సోవియెట్ టాంకులు మోహరించి వున్నాయని "సిటెకా" ప్రకటించింది.

ప్రాగ్ విమానాశ్రయంలో విమానాల రాకపోకలను నిలుపుదల చేశారు.

సంప్రతింపులు ?

రష్యన్ ప్రతినిధులతో చెక్ కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధుల సంప్రతింపులు జరుగుతున్నట్టు ఒక రేడియో ప్రసారం చేసింది. రష్యన్ దళాల ఉపసంహరణపై కూడా సంప్రతింపులు జరుగుతున్నాయట.

రష్యా, వార్సాసంధి దళాలకు చెక్ ప్రభుత్వ విజ్ఞప్తి

చెకొస్లొవాకియా అక్రమ ఆక్రమణకు సత్వరం స్వస్తి చెప్పాలని చెక్ ప్రభుత్వం రష్యా వార్సాసంధి రాజ్యాలకు విజ్ఞప్తి చేసింది.

తమ విజ్ఞప్తి వెంటనే పాటించక పోయిన పక్షంలో ఎట్టి పర్యవసానానైనా గైకొనే హక్కు తమకు వున్నదని కూడా చెక్ ప్రభుత్వం స్పష్టంచేసింది.

ఈ అభ్యర్థనలతో విరసన పత్రాన్ని చెక్ ప్రభుత్వం అయిదు వార్సా సంధి రాజ్యాలకు అందజేసింది.

రక్తపాతం నివారణకు చర్యలు

దాడి చేస్తున్న సైనిక దళాలను ప్రతిఘటించగలదని చెక్ ప్రభుత్వం పౌరులకు విజ్ఞప్తి చేసింది. రక్తపాతం నివారణకు ప్రభుత్వం ఈ విధంగా విజ్ఞప్తి చేసింది.

ఇదే కారణంతో చెక్ సైనిక దళాలను, భద్రతా దళాలకు కూడా ప్రతిఘటింప వలదని ఆదేశ లివ్వడం జరిగింది.

చిన్న దేశమైన చెకొస్లొవాకియా ఇట్టి వైఖరిని అవలంభించడం చరిత్రలో ప్రశంసా పాత్రమైన స్థానాన్ని పొందుతుందని విరసనపత్రంలో వివరించారు.

తాము గానీ, రాజ్యాంగబద్ధమైన మరే సంస్థగానీ విదేశ సైన్యాలను ఆహ్వానించలేదని ప్రభుత్వం ఆ పత్రంలో స్పష్టం చేసింది.

చెకొస్లొవాకియా స్వాతంత్ర్యానికి, సమగ్రతకు, సమితి నియమాలకు తీవ్రమైన దెబ్బగా ఈ దాడిని చెక్ ప్రభుత్వం ఆ పత్రంలో పేర్కొన్నది.

ఈ పరిస్థితిని రష్యన్ ప్రజలు అవగాహన చేసుకొనగలరని తాము భావిస్తున్నామని, అపూర్వమైన చర్యఅని అసమంజసమైనదని పేర్కొన్నారు.

సాధారణ పరిస్థితిని నెలకొల్పడానికి రష్యన్ ప్రజలు తోడ్పడ్డగలరనే ఆశాభావాన్ని ఆ పత్రంలో వెల్లడించారు. అధికారాన్ని తిరిగి ప్రజల విశ్వాసాన్ని పొందిన ప్రభుత్వ నాయకులకు అప్పగించగలరని కూడా ఆశిస్తున్నట్టు ఆ విరసన పత్రంలో పేర్కొనడం జరిగింది.

కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో వ్రవళమంగా కమ్యూనిస్టుపార్టీ అధిపత్యాన గలిగిన ప్రభుత్వంపై దాని మిత్ర రాజ్యాలు దాడి సంఘంగా వ్యవహరిస్తున్నామని చెబుతున్నారని ఆ రేడియో ప్రకటించింది.

ఈ వర్గానికి చెందినవారి పేర్లు వెల్లడి కాలేదు.

డూబ్‌చెక్‌పై రష్యా విమర్శ

చెక్ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి డూబ్‌చెక్‌ను సోవియెట్ యూనియన్ నేడు పేరుపెట్టి బహిరంగంగా విందించింది.

విప్లవ వ్యతిరేక శక్తులను సమర్థించే మైనారిటీవర్గానికి నాయకునిగా డూబ్‌చెక్‌ను రష్యా విమర్శించింది.

డూబ్‌చెక్‌ను పార్టీ నాయకత్వం నుంచి తొలగించడానికి నాందీగా రష్యా ఈ విమర్శ చేస్తున్నట్టు పరిశీలకులు భావిస్తున్నారు.

రాయబారాలు ?

చెకొస్లొవాకియా కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీలోని కొందరు సభ్యులు "దురాక్రమణదారులతో సంప్రతింపులు ప్రారంభించారు" అని చెక్ రేడియో ప్రకటించింది.

ప్రాగ్ హోటల్‌లో రష్యా అధికారులతో సమావేశం జరిపిన తరువాత సంతకం లేని తీర్మానం విడుదల చేసినట్టు ఆరేడియో ప్రకటించింది.

సాధారణ పరిస్థితి నెలకొల్పడానికి అనువుగా సంప్రతింపులు జరుగుతున్నట్టు ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

సంప్రతింపులు ఎరిపే వర్గాలను తాము గుర్తించడం లేదని స్థానిక పార్టీ కమిటీ ఈ తీర్మానాన్ని విరూపించింది.

ప్రాగ్ స్థానిక కమిటీ కూడా ఈ తీర్మానాన్ని విరసించింది

పార్టీ అసాధారణ కాంగ్రెసు

చెక్ కమ్యూనిస్టు పార్టీ అసాధారణ కాంగ్రెసు నేడు ప్రాగ్‌లో జరుగుతుందని ప్రాగ్ రేడియో నేటి తెల్లవారుజామున ప్రకటించింది.

ప్రతినిధులను ప్రాగ్ రావలసిందిగా ఆహ్వానించడం జరిగింది.

సోవియెట్ దురాక్రమణదారులకు సహాయం చేయడానికి కమ్యూనిస్టుపార్టిలోని ఒక వర్గం తాము ఉన్నత స్థాయి

చెక్ వార్తా సంస్థ స్వాధీనం

రష్యా సైనిక దళాల చర్య

వియన్నా, ఆగస్టు 22— తమ కార్యాలయాన్ని "విదేశ సైన్యాలు ఆక్రమించుకొన్నట్టు" చెకొస్లొవాకియా అధికార వార్తా సంస్థ విదేశాలకు అత్యవసర సందేశం పంపింది.

ప్రాగ్ రేడియోచుట్టూ జనసమూహం

ప్రాగ్ రేడియోను సోవియెట్ సైనికులు ఆక్రమించుకోకుండా ఎదివేలమందికి పైగా ప్రజలు మానవగోడను నిర్మించారని ప్రాగ్‌లోని ఇటాలియన్ వార్తాసంస్థ విలేకరి తెలియజేశారు.

సెటెకా వార్తాసంస్థ ఆక్రమణ

చెకొస్లొవాకియా వార్తాసంస్థ సెటెకాను భారత కాలమానం ప్రకారం నుమారు రాత్రి పదకొండున్నర గంటలకు సోవియెట్ సైన్యాలు ఆక్రమించుకున్నట్టు ఆ వార్తా సంస్థ పంపించిన ఆఖరి వార్తలో తెలియజేసింది.

ఢిల్లీలో ఎం.పి.ల అరెస్టు

(1 వ పేజీ తరువాయి)

ధాన్యాలు జారీచేసినందుకు విమర్శించారు.

ముగ్గురు పార్లమెంటు సభ్యులను విన్న అరెస్టుచేసి, తరువాత విడుదల చేసిన వివరణస్కీకర్ ప్రకటించకముందే, అనేకమంది సభ్యులు తమ స్థానాలలో లేచి నిలబడ్డారు.

ఆ సమస్యపై వందమంది సభ్యులు సావధాన తీర్మానాలను అందజేశారని, వారందరూ లేచి మాట్లాడడానికి పూనుకుంటే సభా కార్యక్రమం నిర్వహించడం కష్టమని స్పీకర్ వారిని శాంతిపరచారు.

శ్రీ రాజారే లేచి, నేడు ఏడుగురు పార్లమెంటు సభ్యులను అరెస్టుచేశారని, దానిపై హోం శాఖ మంత్రి ప్రకటన చేయాలని కోరారు. చెకొస్లొవాకియాలో సోవియెట్ యూనియన్ "మానవ హక్కులను ఖూనీ చేస్తుందే" సభ్యులు విరసన తెలియజేస్తారని చెప్పారు.

ముగ్గురు పార్లమెంటు సభ్యులను ఎలా అరెస్టు చేసిందీ శ్రీ ఎన్. ఎం. బెనర్జీ (మి.క.) వర్ధించారు. అయిదు గంటల పాటు పోలీసు స్టేషన్‌లో అట్టిపెట్టి గత అర్ధ రాత్రి విడిచి పెట్టారని తెలియజేశారు.

ఇంక ప్రసంగం దాటించమని స్పీకర్ కోరినప్పుడు, రేపు మీకు కూడా ఇదేవిధంగా జరగవచ్చునని, చెప్పి "మా ఉపనాయకుడైన నాథన్ క్రింద ఎంత మంది సభ్యులను అరెస్టు చేయడంలేదు [illegible] శ్రీ బెనర్జీ అన్నారు.

నిషేధ వుత్తరువులను ఉపసంహరించాలని జనసంఘం సభ్యుడు శ్రీ ఏ.బి. వాజ్‌పాయ్ ప్రభుత్వాన్ని కోరారు, ప్రజాభిప్రాయాన్ని వెలిబుచ్చనీయకుండా అన్ని మార్గాలను మూసి వేయడం సరియైనది కాదన్నారు.

స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ ఎన్.జి. రంగా మాట్లాడుతూ, రష్యా దౌత్య కార్యాలయం వద్దకు, తమ విరసన తెలియజేయడానికి మౌనంగా ఊరేగింపు జరిపినప్పుడు తమను పోలీసులు అడ్డగించ లేదని చెప్పారు.

ఇంకా అనేకమంది సభ్యులు మాట్లాడాలని ప్రయత్నించగా, ఆ సమస్య నేటి మధ్యాహ్నం సభ ముందుకు వస్తుందని, అప్పుడు తమ అభిప్రాయాలను తెలియజేయవచ్చునని చెప్పి వారిని వారించారు.

రాజ్యసభలో నిరసన

పార్లమెంటు సభ్యులను కొంతమందిని నేటి ఉదయం రష్యా దౌత్య కార్యాలయం ముందు అరెస్టు చేసినందుకు రాజ్యసభలో అనేకమంది సభ్యులు తమ విరసన తెలియజేశారు.

మౌన ప్రదర్శనం అనంతరం రష్యా దౌత్యోద్యోగులకు తమ విరసన పత్రం అందజేయడానికి ప్రయత్నించిన వారు అయిదుగురు రాజ్య సభ సభ్యులతోసహా వన్నెండు మంది పార్లమెంటు సభ్యులను పోలీసులు అరెస్టు చేసినట్టు ఎస్. ఎస్. పి. సభ్యుడు శ్రీ గౌరి మురహరి. పి. ఎస్. పి. సభ్యుడు శ్రీ ముల్కా గోవిందరెడ్డి, స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ లోకనాథ్ మిశ్రా, జనసంఘం సభ్యుడు శ్రీ మహావీర్‌లు ఆరోపించారు.

ఊరేగింపు శాంతియుతంగా జరిగినప్పటికీ పోలీసులు సభ్యులపై దౌర్జన్యం జరిపారని కూడా వారు ఆరోపించారు.

అరెస్టుల విషయం ఇంతవరకు సభ వారికి తెలియజేయలేదని యిది సభా హక్కులను భిక్షరించడమేనని శ్రీ ముల్కా గోవిందరెడ్డి అన్నారు.

ఆ సంఘటన గురించి తనకు వివరాలేమీ అందనందు తానేమీ ప్రకటన చేయలేనని హోంశాఖ మంత్రి శ్రీ వై. బి. చవాన్ తెలియజేశారు. మధ్యాహ్నం ఒక ప్రకటన చేయవలసిందిగా అధ్యక్షులు శ్రీ వి. వి. గిరి హోం మంత్రిని కోరారు.

అక్రమంగా ప్రవర్తించారని ఆరోపించబడిన పోలీసుల విచారణకలపై అధారపడడం మంచిదికాదని, విచారణ జరపడానికి స్వతంత్ర సంఘాన్ని నియమించాలని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ బి. కె. పి. సిన్హా కోరారు.

నేడు అరెస్టు అయిన వారిలో ఎస్ ఎస్ పి పార్లమెంటు సభ్యులు శ్రీ రాజ్‌నారాయణ్, శ్రీమతి సరళా భదోరియా, శ్రీరామ్ సేవక్ యాదవ్ మరియు సోషలిస్టు పార్టీ కార్యకర్త శ్రీమతి హబీబాబానో గుప్త ఉన్నారు. వీరిని బలవంతంగా ఎత్తుకొని వెళ్ళి పోలీసు వ్యాన్‌లో వేసి తీసుకుపోయారు.

శ్రీ మధులిమాయే, శ్రీ జార్జి ఫెర్నాండెజ్‌లను గత అర్ధరాత్రి విడిచి పెట్టారు. నేడు ఉదయం సోవియెట్ వ్యతిరేక, భారత ప్రభుత్వ వ్యతిరేక నినాదాలయిచ్చినందుకు తిరిగి వీరిని పోలీసులు అరెస్టుచేశారు.

మిజోల ప్రయాణంపై నిర్బంధాలు

భారత - బర్మా ప్రభుత్వాల నిర్ణయం

షిల్లాంగ్, ఆగస్టు22—పర్మిట్ లేకుండా బర్మా మిజో కొండం సరిహద్దును దాటడానికి తమ తమ దేశాలలోని సరిహద్దు గిరిజనులకు అనుమతి యివ్వకూడదని ఇండియా, బర్మా ప్రభుత్వాలు నిశ్చయించాయి.

ఇప్పటి వరకు అంతర్జాతీయ సరిహద్దును స్వేచ్ఛగా దాటడానికి 25 మైళ్ళ ప్రాంతంలో ఆయా దేశాలలోని గిరిజనులకు అనుమతి వుంది.

ఇప్పుడు తీసుకొన్న నిర్బంధాలు, మిజో విద్రోహులకు ఇటువంటి నిర్బంధాలనే బర్మా విధించడము, మణిపూర్ సరిహద్దులలో కూడా వర్తిస్తాయని వారు పేర్కొన్నారు.

శ్రీ కె.పి. ఆర్. గోపాలన్

మార్క్సిస్టు పార్టీతో తెగతెంపులు

తిరువేంద్రం, ఆగస్టు 22—మార్క్సిస్టు పార్టీతో తెగతెంపు చేసుకుంటున్నట్టు కేరళ శాసనసభలో ప్రముఖ మార్క్సిస్టు సభ్యుడు శ్రీ కె. ఎ. గోపాలన్ తెలియజేశారు.

మొన్న ప్రారంభ శాసనసభావేశాలకు సైతం హాజరుకాలేదని ఆయన అన్నారు.

ఫ్రంట్‌లోని మార్పు వర్గంతోనే అభిప్రాయాలు వచ్చినందున యునైటెడ్ ఫ్రంట్‌లో వుండదలచి శ్రీ గోపాలన్ చెప్పారు.

మార్క్సిస్టు పార్టీతో బంధాలు తెంచుకున్న సభ్యులలో ఈయనొకడవాడు.

ఆహార పదార్థాల సబ్సిడీలను ఉపసంహరించడానికి ఏ గల్ తరహా స్థాయికి నియ్యం రదపరించడంవలనేనని చేసిన సూచనను ప్రధానిచేసిన పెట్టినందువల్ల, ఎస్. ఎస్. పి. వారకు ఉచిత విద్యాబోధనకు అవకాశం కల్పించాలి అన్న మా వరకు చేయనందువల్ల పార్టీతో తెంపులు చేసుకొంటున్నట్టు శ్రీ గోపాలన్ చెప్పారు.

భారతీయ గాళ్ళకు అవమానం

కౌలాలంపూర్‌లో పేక్షకులు తరిమిగొట్టినం

కౌలాలంపూర్, ఆగ్— మొన్న ఇక్కడ జరిగిన మెర్డికా టోర్నమెంట్స్‌లో ఇండియా గర్ల్స్‌లోకి చేరవలసి వున్నది. అలాత జట్టు ఈ అవకాశాన్ని కోల్పోయింది. దీనితో కోపోద్రిక్తులైన సులు భారతీయ అటగాళ్ళను ఖుషోయిన అనంతరం స్టేడియం నుంగొట్టారు.

అయితే ఏమరక విప్రోలీసులు జోక్యం చేసుకుని భారుగాళ్ళను తిట్లతో అడిపోసుకుంటందలాది ప్రేక్షకులను చెదరగొట్టడానికి పోలీసూ కష్టమైంది.

బాన్‌లో రష్యన్ దౌత్య కార్యాలయంపై దాడి

ప్రదర్శకులచే భవనం కిటికీల ధ్వంసం

బాన్, ఆగస్టు 22—

చెకొస్లొవాకియాపై సోవియెట్ యూనియన్ దాడి చేసినందుకు నిరసనగా బాన్‌లో సుమారు రెండువేల అయిదువందల మంది ప్రజలు నిన్నరాత్రి సోవియెట్ దౌత్య కార్యాలయంపై రాళ్ళతోను సీసాలతోను దాడిచేసి ఆ భవనకిటికీలను నాశనం చేశారు తెల్లని గోడలపై టమాటోలను,కుళ్ళిపోయిన కోడిగ్రుడ్లను విసరిచేశారు

ఈరకంగా వారు ప్రదర్శనలుచేస్తూ, "ప్రాగ్ నుంచి రష్యన్లు వెళ్ళిపోవాలి" అని వినాదాలిచ్చారు.

మాస్కో ప్రకటన

మాస్కో, ఆగస్టు 22— తాము చెకొస్లొవాకియాలో ఎందుకు జోక్యం కలిగించుకొనవలసివచ్చిందీ వివరిస్తూ సోవియెట్ యూనియన్. మరి నాలుగు జాతీయ కమ్యూనిస్టు పార్టీలు ప్రపంచ కమ్యూనిస్టు పార్టీలకు సంయుక్తంగా ఒక లేఖ వ్రాసినట్టు కమ్యూనిస్టు వర్గాల ద్వారా యిక్కడ తెలిసింది.

వార్సాలో జరిగిన సమావేశమైన అయిదు దేశాల పార్టీల నాయకులు చెకొస్లొవాకియా పార్టీకి వ్రాసిన లేఖలోని విషయాలనే ఈ సంయుక్త లేఖలో ఉటంకించినట్టు తెలుస్తున్నది.

మాస్కో విమర్శ

కొన్ని సోషలిస్టు వ్యతిరేక శక్తులు ఎదురుపున్న విరోధ చర్యలను ఖండిస్తూ మాస్కో చేసిన ప్రకటనను సోవియెట్ వార్తాసంస్థ టాస్ విన్న ప్రకటించింది. దేశంలోని అభివృద్ధి శక్తులకు, వారికి సహాయంగా వెళ్ళిన మిత్ర దేశాల సైనికులకు వ్యతిరేకంగా ప్రాగ్‌లో ఈ చర్యలు జరుపుతున్నట్టు ఆ ప్రకటనలో విమర్శించారు.

వీధులలో రెచ్చగొట్టే చర్యల పద్ధతిలోను, నిందాపూర్వక ప్రచారం రూపంలోను ఈ చర్యలుఉన్నట్టు ఆ ప్రకటనలో తెలియజేశారు.

చెకొస్లొవాకియాలోని సోషలిజంకు, కమ్యూనిస్టు పార్టీకి, ఇతర సోషలిస్టు దేశాలకు వ్యతిరేకంగా రోజూ పనిచేస్తున్న సోషలిస్టు వ్యతిరేక శక్తులే ఇప్పుడూ ఈ విచ్ఛిన్న చర్యలు జరుపుతున్నాయని కూడా ఆ ప్రకటనలో వివరించారు.

రెచ్చగొట్టే చర్యల ద్వారా, బెదరింపుల ద్వారా సోదర దేశాలు అనుసరిస్తున్న విధానాలపైన, చెకొస్లొవాకియాలో సాధించిన సోషలిస్టు విజయాలపట్ల అసూయాలను కలిగించడానికి ఈ శక్తులు ప్రయత్నిస్తున్నాయని కూడా ఆ ప్రకటనలో తెలియజేయ

చెకొస్లొవాకియా అంతర్గత వ్యవహారాలలో జోక్యం కలిగించుకోవాలనే ఉద్దేశం మిత్రదేశాలకు లేదని ప్రకటించినప్పటికీ, మాజీ అధ్యక్షుడు ఆంటోనిన్ నొవోట్నీని తిరిగి అధికారంలోకి ఎక్కించడానికి ప్రయత్నం చేస్తున్నట్టు ఆ శక్తులు పుకార్లు పుట్టిస్తున్నాయని కూడా తెలియజేసింది

చెకొస్లొవాకియా ప్రజల సహాయార్థం తమను రమ్మని చెకొస్లొవాకియా ప్రభుత్వ నాయకులు, పార్టీ నాయకులు కోరినందుననే సోవియెట్ యూనియన్, ఇతర సోషలిస్టు దేశాలు వచ్చినట్టు ఆ ప్రకటనలో తెలియజేశాయి.

చెకొస్లొవాకియా సాయుధ సైన్యాలు తమ స్థావరాలలోనే ఉన్నాయని, తగిన సమయంలో మిత్రి దేశాల సైన్యాలు తమ దేశంలోకి వచ్చినందుకు అనేకమంది చెకొస్లొవాకియా ప్రజలు అభినందనలు తెలియజేసినట్టు కూడా ఆ ప్రకటనలో చెప్పబడింది.

యుగోస్లావియాలో ఆందోళన

వార్సా సంధి రాజ్యాలు చెకొస్లొవాకియాలో ప్రవేశించినాయని వార్తలు వినగానే యుగోస్లావియాలోని అన్ని ప్రాంతాలలోను ఆందోళన, వ్యతిరేక వ్యక్తమైనట్టు యుగోస్లావియా వార్తా సంస్థ తాంజుగ్ తెలియజేసింది.

స్లోవేనియా రిపబ్లిక్‌లోని సాంఘిక రాజకీయ సంఘాలు, కార్మికులు విన్న జరిపిన సమావేశాలలో చెకొస్లొవాకియా ప్రజలకు తమ మద్దతును తెలియజేస్తూ తీర్మానాలు చేశారు.

ఈ చర్య మూలంగా అంతర్జాతీయ కార్మికోద్యమంపై తీవ్ర పరిణామాలు ఉంటాయని, చెకొస్లొవాకియాలో సోషలిజం అభివృద్ధిపైన, మొత్తం ప్రపంచంపైన దీని ఫలితాలు ఉంటాయని స్లోవేనియన్ ట్రేడ్ యూనియన్ అధ్యక్ష వర్గం ప్రకటించింది.

విద్యార్థులు చెక్ ప్రజలకు సంఘీభావం తెలియజేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు.

50 వేల మంది చెక్ యాత్రికులు యిప్పుడు యుగోస్లావియాలో ఉన్నట్టు జాగ్రెబ్‌లోని చెక్ దౌత్య కార్యాలయం ద్వారా తెలుస్తున్నది.

చైనా మౌనం

చెక్ సంక్షోభం గురించి, సోవియెట్, ఇతర తూర్పు దేశాల సైన్యాలు ఆ దేశంలో ప్రవేశించి 24 గంటలు అయినప్పటికీ, చైనా ఇంతవరకు అధికార ప్రకటన చేయకుండా మౌనం వహించింది.

అర్జంటైనాలో ప్రదర్శనలు

చెకొస్లొవాకియాలో సోవియెట్ జోక్యానికి నిరసనగా ఇక్కడ వందమంది ప్రదర్శకులు బూనస్ఐర్స్‌లోని రష్యా దౌత్య కార్యాలయం ఎదుట సోవియెట్ పతాకాన్ని తగులబెట్టారు. ఆ భవనానికి తాడు పూశారు. కారు కిటికీ అద్దాలను పగులగొట్టారు.

తూర్పు జర్మనీ ప్రకటన

చెకొస్లొవాకియా ప్రభుత్వ, పార్టీ నాయకుల విజ్ఞప్తిపైనే తమ సైన్యాలు ఆ దేశాన్ని ఆక్రమించుకున్నట్టు తూర్పు జర్మనీ ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది. ఆ ప్రకటనపై ప్రభుత్వం, కమ్యూనిస్టుపార్టీ నాయకుల సంతకాలు చేశారు. ఆ ప్రకటనను తూర్పు జర్మనీ రేడియో తూర్పు జర్మనీ ప్రజల నుద్దేశించి ప్రసారం చేసింది.

అల్బేనియా విమర్శ

చెకొస్లొవాకియాలో సోవియెట్ యూనియన్ సైన్యాలు ప్రవేశించినందుకు ఆరుదేశాల నాయకులను అల్బేనియా అధికార వార్తాసంస్థ విమర్శించినట్టు టిరానా వార్తా సోవియెట్ యూనియన్ దాని తైనాతీలు సామ్రాజ్యవాద దురాక్రమణ చర్య కొనసాగించాయని ఆ వార్తాసంస్థ ప్రకటించింది.

చెకొస్లొవాకియా రివిజనిస్టు నాయకత్వం తాను కొనసాగిస్తున్న ద్రోహపూరితమార్గంలోనే ప్రతిఘటించి వద్దని ప్రజలకు పిలుపిచ్చిందని కూడా ఆ వార్తా సంస్థ విమర్శించింది.

చెక్ పార్టీకి రుమేనియా మద్దతు

చెకొస్లొవాకియా పార్టీకి, ప్రభుత్వానికి తమ మద్దతును తెలియజేస్తూ రుమేనియా కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ, ప్రభుత్వ నాయకుల సంయుక్త సమావేశంలో తీర్మానించినట్టు చెక్ వార్తాసంస్థ సెటెకా విన్న తెలియజేసింది.

"చెకొస్లొవాకియాలో ఇప్పుడు విప్లవ ప్రతీపాతం ఉందని ఎవరైనా అనుకుంటే, రేపు రుమేనియాలో కూడా అదే విషయం చెప్పవచ్చు" అని రుమేనియా కమ్యూనిస్టు పార్టీ నాయకుడు నియాన్‌సెకు చెప్పినట్టు తమ బుకారెస్టు విలేకరి తెలియజేసినట్టు సెటెకా వార్తాసంస్థ తెలియజేసింది.

లండన్ మార్కెట్‌లో ధరల పెరుగుదల

చెకొస్లొవాకియాలోని నూతన పరిణామాల ఫలితంగా లండన్ మార్కెట్‌లో ప్రధాన వస్తువుల ధరలు పెరిగాయి.

ఆస్లోలో నిరసన ప్రదర్శనలు

కోపోద్రిక్తులైన నార్వేజియన్లు వేలాది మంది ఆస్లోలో సోవియెట్ చర్యకు విరసనగా ప్రదర్శనలు జరిపారు.

రష్యన్ దౌత్య కార్యాలయం ఎదుట వ్యతిరేక వినాదాలయిస్తూ, రాళ్లు సీసాలు విసరివేశారు. అమెరికన్ దౌత్య కార్యాలయం ఎదుట యిత్నాంకు మద్దతుగా చేసిన ప్రదర్శనకంటె యిది పెద్దది.

రష్యా చర్యకు ఉత్తర వియత్నాం సమర్థన

రష్యా, ఇతర తూర్పు యూరప్ దేశాలు చెకొస్లొవాకియాపై చేసిన దాడిని ఉత్తర వియత్నాం విన్న రాత్రి సమర్థించింది.

చెకొస్లొవాకియాలో "సోషలిస్టు పాలనను రక్షించడానికి సహాయం" అని ఆ సైనిక చర్యని వర్ణిస్తూ హనోయ్ రేడియో ప్రసారం చేసింది.

దేశంలోని విప్లవ ప్రతీపాతుకుల మూలంగా చెకొస్లొవాకియాలోని పరిపాలనా వ్యవస్థ స్థంభించిపోయిందని ఉత్తర వియత్నాం వార్తా సంస్థ తెలియజేసింది.

ఇటువంటి స్థితిలో సాయుధ దళాల సహాయం చేయమని రష్యాను, ఇతర మిత్ర దేశాలకు చెకొస్లొవాకియాలోని కమ్యూనిస్టు పార్టీలని, ప్రభుత్వంలోని ముఖ్యులు కోరక తప్పింది కాదు" అని కూడా ఆ వార్తాసంస్థ తెలియజేసింది.

కాంగో చర్య

చెకొస్లొవాకియాపై దాడిచేసిన దేశాలలో ఉదువుకుంటున్న విద్యార్థులందరినీ కాంగో ప్రభుత్వం ఉపసంహరించడంలో నట్టు కిన్షాసాసంచి వచ్చిన వార్తలనుబట్టి తెలుస్తున్నది.

పాకిస్తాన్ మౌనం

చెకొస్లొవాకియాలో వచ్చిన పరిణామాలపై పాకిస్తాన్ ప్రభుత్వం ఇంతవరకు ఎటువంటి వ్యాఖ్యానం చేయలేదు.

థాయ్‌లాండ్ విమర్శ

రష్యా, దాని మిత్ర రాజ్యాలు చెకొస్లొవాకియాను ఆక్రమించుకోవడంలో ఎత్తిన బరోపాలని ఉదారవాదులు. అమెరికాను ప్రోత్సహిస్తున్నారని థాయ్‌లాండ్ విదేశాంగ మంత్రి విమర్శించారు.

మాస్కోలో ఉద్రిక్తత

చెకొస్లొవాకియాలో తమ సైన్యాలు ప్రవేశించాయన్న వార్త మాస్కో ప్రజలు నిద్రమంచాలపైనే తెలియడంతో, ఉద్రిక్త, గందరగోళం వ్యాపించింది. ప్రొద్దున్నే తేలిక సినిమా థియేటర్ కిటికీ వద్ద ప్రదర్శన జరిపినట్టు తిరువేంద్ర వార్త

బెంగాల్‌లో మధ్యంతరం ఎన్నికలు

మార్క్సిస్టు కమ్యూనిస్టు నాయకుని ఆశాభావం

కలకత్తా, ఆగస్టు 22— వచ్చే మధ్యంతరం ఎన్నికలలో కాంగ్రెసుకు "పెద్ద అవజయం" కలిగించే అవకాశాలు ఐక్యసంఘటనను ఉన్నాయని మార్క్సిస్టుపార్టి నాయకుడు, పశ్చిమ బెంగాల్ దక్షసంఘటన ప్రభుత్వంలో ఉపముఖ్యమంత్రి అయిన శ్రీ జ్యోతిబసు మొన్న ఇక్కడ బహిరంగ సభలో మాట్లాడుతూ చెప్పారు.

మార్క్సిస్టు కమ్యూనిస్టుల అధ్యక్షాన ఏర్పాటుచేసిన మొదటి ఎన్నికల సభలో ప్రసంగిస్తూ, ఆయన వామపక్ష పార్టీలలో చీలికలు ఉన్నప్పుడే గత సాధారణ ఎన్నికలలో కాంగ్రెసు పార్టి 40 శాతం ఓట్లు మాత్రం సంపాదించుకోగలిగిందని, కాని, ఈ సారి వామపక్షాలన్నీ ఒక సంఘటనగా ఏర్పడ్డాయని, కనీస కార్యక్రమాన్ని అంగీకరించాయని తెలియజేశారు.

అనేక పార్టీలలో కూడిన సంఘటన ప్రభుత్వాన్ని నడపలేదని కొన్నివర్గాలు చేస్తున్న విమర్శకు సమాధానం చెబుతూ, అనేక మంది లో కూడిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఎలా ఏర్పరచగలుగుతుందని ప్రశ్నించారు.

బెంగాల్ వరద బాధితులకు సహాయం

లక్షన్నరకుపైగా ఖర్చుకు గవర్నరుకు అనుమతి

కలకత్తా, ఆగస్టు 22 — రాష్ట్రంలోని వరదబాధితుల సహాయార్థం కొమ నివారణ నిధి నుంచి లక్ష పదైదువేలు రూపాయలు ఖర్చుపెట్టడానికి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి పశ్చిమ బెంగాల్ గవర్నరుకు అనుమతి ఇచ్చినట్టు మొన్న ఇక్కడ అధికార ప్రతినిధి తెలియజేశారు.

ప్రధానమంత్రి కార్యాలయ నిధి నుంచి లోగడే నలభైవేల రూపాయలు విరాళంగా ఇవ్వబడింది. ఇప్పుడిది అదనంగా ఇవ్వబడింది.

"పజానికానికి పరిశ్రమలపట్ల ఆసక్తిని కలిగించాలి"

పరిశ్రమల శాఖ డైరెక్టరు అబిద్ హుస్సేన్ సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

మహబూబ్ నగర్, ఆగస్టు 22— జిల్లా పారిశ్రమల మహా సభలను ప్రారంభిస్తూ పరిశ్రమల శాఖ డైరెక్టరు శ్రీ అబిద్ హుస్సేన్ ప్రజలలో పారిశ్రామికీకరణపట్ల ఆసక్తిని పెంచవలసిన అవసరం వున్నదని పేర్కొన్నారు.

మహబూబ్ నగర్ పారిశ్రామికంగా వెనుకబడి వున్నదని, ముందడుగుకును వినియోగించుకోవడంలో స్థానిక నాయకులు కృషిచేయాలని, జిల్లాలో పారిశ్రామిక కేంద్రం ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు.

ప్రభుత్వం, బ్యాంకులు కలిగిస్తున్న సౌకర్యాలను ప్రజలు వినియోగించుకోవాలని చెప్పారు.

జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ కె.కె. రెడ్డి మాట్లాడుతూ, నిధులు లభ్యమై, సాంకేతిక సహాయం అందిస్తుంటే ప్రజలు పరిశ్రమల స్థాపనకు ముందడుగువేస్తారని పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధిసంస్థ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ సుశీల్‌కుమార్ ప్రసంగిస్తూజిల్లాలోని పరిశ్రమలను అభివృద్ధి పరిచడానికి సరియైనవారు ముందుకు వచ్చిన పక్షంలో ఆర్థిక సహాయం తప్పక చేస్తామని హామీ ఇచ్చారు.

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో విజిలెన్స్ అధికారుల దాడులు

హైదరాబాద్, ఆగస్టు 22— పౌరసరఫరా శాఖ విజిలెన్స్ అధికారులు నెల్లూరు జిల్లా కోవూరు తాలూకా విడవలూరు గ్రామంలో ఒక రైస్‌మిల్లులో 7,200 రూపాయల విలువగల మొంకెలుకులు వస్తువును దాచి

రాష్ట్రంలో అనావృష్టి విలయతాండవం

మెట్ట తాలూకాలలో పశుగ్రాసం కూడా దొరకని స్థితి

దుర్భిక్ష నివారణకు చర్యలు గైకొనాలని ప్రభుత్వానికి విజ్ఞప్తులు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 22— నల్లగొండ జిల్లాలో ఏర్పడిన తీవ్ర దుర్భిక్ష పరిస్థితుల దృష్ట్యా ఆ జిల్లా ప్రజలు కృష్ణా, గోదావరి, నాగార్జునసాగర్ డెల్టా ప్రాంతాలకు వలస పోవడానికి యోచిస్తున్నట్లు శ్రీయుతులు పి. గోవర్ధన్‌రెడ్డి, పి పుచ్చయ్య తమరెడ్డి ప్రభృతులు ప్రభుత్వానికి సమర్పించిన విజ్ఞాపన పత్రంలో పేర్కొన్నారు.

శ్రీశైలం రిజర్వాయర్ నుంచి దేవరకొండకు, నల్లగొండకు, రామన్నపేటకు ఒక కాలువను వ్యవసాయ పనులకు. మంచినీటికి త్రవ్వకం ద్వారా నల్లగొండ జిల్లానుంచి కరవును శాశ్వతంగా పారద్రోల వలసిందని వారు ప్రభుత్వాన్ని కోరారు.

వర్షాల లేమిచేత మూగజీవులు మాడిపోతున్నాయని, బరీఫ్‌పంట ప్రణాళిక కింద సాగవుతున్న పంటల నాట్లన్ని ఎండిపోతున్నాయని. మెట్టపంటలు కూడా అదే స్థితిలో వున్నాయని వారు వివరించారు.

గత నాలుగు సంవత్సరాల నుంచి దాదాపు వానలు పడనందు వలన త్రాగే నీటికి కటకట ఏర్పడిందని మూసి. దిండి ప్రాజెక్టులలోని నీరు ఇంకిపోయినట్టు వారు ప్రభుత్వానికి నివేదించిన విజ్ఞాపన పత్రంలో వివరించారు.

కరవు నివారణ చర్యల క్రింద కేటాయించబడిన మొత్తం చాలా స్వల్పమని. ఇందువలన ఏదో కొంత వ్యవసాయ కూలీలకు లాభం కలుగుతున్నదని వారా వినతి పత్రంలో వ్రాశారు.

చౌక ధరల దుకాణాలు తెరచిన, కొన్ని గ్రామాలలో సరకులను సంతరిణిబుల్లేక కొనుగోలుచేయలేని దుర్భర పరిస్థితులలో వున్నారు.

అదనంగా ఋణాలనిచ్చి, తద్వారా అదనపు పనులను ఏర్పరచి. గ్రామాలలో ఉద్యోగ వసతులు ఏర్పరచవలసిందిగా కోరారు.

ఇంకా వారు ఆ వినతి పత్రంలో ఇలా వ్రాశారు :

"కొందరు శాసనసభ్యులు చేసిన అభ్యర్థనల ఫలితంగా ప్రభుత్వం ధాన్యాలను లోతు చేయడంవంటి కార్యక్రమాలకు అయిదు లక్షలు మంజూరుచేసింది అయితే వీరు మూడులక్షలు మాత్రమే కేటాయించారు.

"రెవెన్యూ బోర్డుతో సంప్రతించిన తరువాత జిల్లాకలెక్టరు ఇతర కరవు నిధుల నుంచి నాలుగు లక్షల రూపాయలను నాగు [illegible] లోతు భరించడానికి మరిం[illegible] రాసారు.

[illegible] ఆలోచనవచ్చేటికి అవసరాలు పెరుగు కనుక జిల్లాకు [illegible] దృష్ట్యా [illegible] లక్షలు అయినా కేటాయించవలసిందిగా కోరుచున్నాం అని వారు అభినీతిపత్రంలో వ్రాశారు.

తూర్పుగోదావరి మెట్ట తాలూకాలు

కిర్లంపూడి, ఆగస్టు 22— తూర్పుగోదావరి జిల్లా మెట్ట తాలూకాలలో తీవ్రతరమవుతున్న క్షామ పరిస్థితుల గురించి శాసన సభ్యులు శ్రీ ముద్దిగడ వీరరాఘవరావు నేడొక పత్రికా ప్రకటనలో ఈ కింది విధంగా వివరించారు:

"ప్రత్తిపాడు, పెద్దాపురం, తుని, పిఠాపురం, ఎల్లవరం తాలూకాలలో, రాజమండ్రి తాలూకాలోని మెట్ట ప్రాంతాలలో గత నాలుగు సంవత్సరాలుగా వున్న కరవు పరిస్థితి ఈ సంవత్సరం ఉధృత రూపం దాల్చి ప్రజలను నిరాశ్రయులను చేసినది. ఈ కరవు ప్రాంతాలలో ప్రజల దుస్థితి వర్ణనాతీతంగా వున్నది.

"వర్షాలు లేక ఏలేరునదికి ఈ సంవత్సరం నీరు చాలా స్వల్పంగా వచ్చినందున, ఈ నదికింద సాగుకావలసిన లక్ష ఎకరాలలోను సుమారు పది వేల ఎకరాలకంటె ఎక్కువ సాగుకాలేదు. సాగయిన భూములకు బోరింగు బావుల ఆధారం కూడా వున్నందువలననే పరిసాగు జరుగుతున్నది. కాని కేవలం ఏలేరు నీటివల్లకాదు. బోరింగు బావులకు నీరు ఇదివరలో భూమికి పది అడుగుల లోతున లభ్యమయ్యేది. ఈ సంవత్సరం సుమారు 30 అడుగుల లోతున లభ్యమవుతున్నది.

"ఈ ఆరు తాలూకాలలోని ప్రతిగ్రామంలోను మంచినీటి బావులు పూర్తిగా ఎండిపోయాయి. గత మూడు నెలలుగా మంచి నీటికై ప్రజలు, పశువులు ఎడరాపిపాట్లు పడుతున్నారు. బావులవద్ద స్త్రీ పురుషులు రాత్రింబవళ్ళు వేచివుండి, ఎప్పుడు ఊరిన కుండనీరు అప్పుడే తోడుకొంటున్నారు.

"ఆంధ్రప్రదేశ్ గవర్నరు మొన్న కాకినాడకు 28 మైళ్ళ దూరాన వున్న ప్రత్తిపాడు తాలూకా కాంగ్రెస్ కార్యాలయానికి వచ్చిన సందర్భంగా స్థానికంగాని, దగ్గరలో కాని మంచినీరు లభ్యంకానందున, జిల్లాకలెక్టరు కాకినాడ నుంచి లారీలో మంచి నీరు తెప్పించి, గదర్శంగారి మకాండు సరఫరా చేశారు. దీనినిబట్టి ఆ తాలూకాలలో మంచి నీటి కొరత ఎంత తీవ్రరూపం దాల్చినది వికదం కాగలదు.

"మంచినీటి సమస్యను తక్షణమే తీర్చడానికి తెలికరకం పవరు డ్రిల్లులను ప్రభుత్వం వెంటనే ఈ ప్రాంతానికి తరలించి, గ్రామాలలోగల పబ్లిక్ నూతులలో బోరులు కొట్టించి త్వరితగతిని మంచి నీరు ప్రజలకు అందేట్టు చేయవలసి వున్నది.

ఈ కార్యక్రమాన్ని చేబట్టేలోగా ప్రభుత్వం లారీలతో మంచినీటిని కాకినాడనుంచి కాని రాజమండ్రినుంచికాని తెప్పించి ఈ గ్రామాలకు సరఫరా చేయించవలసి వున్నది.

"జిల్లా కలెక్టరు ఈ క్షామ ప్రాంతాలలో లింకు చౌక డిపోలద్వారా బియ్యాన్ని సరఫరా చేస్తున్నప్పటికి, కూలి పనులు లేని కారణంగా పేద ప్రజానీకం ఈ చౌకడిపోలలోని బియ్యాన్ని పూర్తిగా వినియోగించుకోలేకపోతున్నారు.

"ఈ ఆరు తాలూకాలలో, తాలూకాకు నలుబది లక్షల రూపాయలను—మొత్తం రెండు కోట్ల నలుబది లక్షలను—కరవు పనుల కింద మంజూరుచేసి, గ్రామాల స్థాయిలో పనులు కల్పించి, ఆ పనులను చిన్న జట్టులుగా విభజించి వ్యవసాయ కార్మికులకే కాంట్రాక్టు ఇచ్చి ప్రభుత్వోద్యోగులచే కఠినంగా అజమాయిషీ చేయిస్తూ కార్యక్రమాన్ని నడపవచ్చు.

"యదార్థ పరిస్థితులను దృష్టిలోనికి తీసుకొని క్షామపీడిత ప్రజలకు సత్వర సహాయం అందచేయవలసినదిగా ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను. దిక్కుతోచని పరిస్థితులు ఏర్పడి ప్రజలు కరవు పనులను ప్రారంభించాలి. గూటాల పింపింగు స్కీమును త్వరగా పూర్తి చేసి కాల్వలకు నీరు వదలాలి.

సోంపేట తాలూకా

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తాపేశ్వరం, ఆగస్టు 22—పశ్చిమ గోదావరి జిల్లా పోలవరం తాలూకాలో వర్షాలు లేక పంటచేలు ఎండిపోతున్నాయి. పోలవరం చుట్టుప్రక్కల గ్రామాలలో బావులు ఇంకిపోయాయి. మిరిప తోటలు వేసే కాలం అయినప్పటికి వర్షాలు లేని కారణంగా రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రజలకు త్రాగడానికి నీరు దొరకడం లేదు. పశువులకు గ్రాసం లేదు. ప్రభుత్వం తక్షణమే పశుగ్రాసాన్ని అందజేసి. ప్రజలకు కరవు పనులను ప్రారంభించాలి. గూటాల పింపింగు స్కీమును త్వరగా పూర్తి చేసి కాల్వలకు నీరు వదలాలి.

పాయకరావుపేట

పాయకరావుపేట, ఆగస్టు 22—శాసన సభ్యులు శ్రీ గంట్లాన సూర్యనారాయణ ఈ కింది విధంగా తెలియచేశారు:

"విశాఖజిల్లా పాయకరావుపేట నియోజకవర్గంలో గత నాలుగు, అయిదు సంవత్సరాల నుంచి వర్షాలు లేకపోవడమే కాక, ఈ సంవత్సరం మొదటిలో చిన్న వరద రావడం వలన వేసిన పైరులు పూర్తిగా పోయాయి. వరి నాట్లు కూడా పూర్తిగా పోయాయి. రైతులు వ్యవసాయపు టాళ్ళ మరి చాలించుకొన్నారు. ఏ గ్రామంలో చూచిన ప్రజలకు ఆహారధాన్యాల దొరకడం లేదు కదా. ఏ వృత్తులు లేవు. తక్షణమే ప్రభుత్వం తగు చర్యలు తీసుకొని. ప్రాంతాలలో పర్యటించాలి.

"ఇక్కడ ముఖ్యమైన వ్యక్తుల నుంచి కూడా సమాచారం అందుతున్నది. నా నియోజకవర్గంలో చాలా ప్రాంతాలలో పరిస్థితులు విషమిస్తున్నాయి.

"అవుదే. తీవ్ర కరవు పరిస్థితులు ప్రారంభమయాయి.

"కడప, చిత్తూరు జిల్లాలలోని ఏ చెరువులో కాని, ఏ కుంటలలో కాని నీరుదొత్తిగా లేదు. పరపైరు బొత్తిగా సాగు చేయలేదు. పేద, మధ్య తరగతి రైతులకు ముఖ్యాధారమైన సజ్జ పైరును ఏ కొద్దిగా సాగు చేసినా, వర్షం లేనందున నేస్తేపు బావులలో నీరు లేనందున నూటికి లెంబై పాళ్ళు పండుతాయనే ఆశలేదు.

"ఇక, పండ్ల తోటల గతి సరేసరి,కొన్ని లక్షల రూపాయం అరటి తోటలను రైతులు నరికి వేస్తున్నారు.

"కడప, చిత్తూరు జిల్లాలలో, తదితర ప్రాంతాలలో పెదనగగ పైరును రైతులు పర్వం లేక వున్న చెరువులను, కుంటలను బావులను, డిటర్వాయిలను మరమ్మతు చేయించడానికి ఖరిగిన ధనం మంజూరుచేయాలి.

"ఆహార ధాన్యం ధరలు పెరుగుతున్నందున ప్రభుత్వం చౌకధాన్యం డిపోలను విస్తరించి తక్కువ ధరలకు ఆహార ధాన్యాలను సరఫరా చేయాలి. అన్నిరకాల ప్రభుత్వపు అప్పులు వసూళ్ళను తక్షణమే ఆపుచేయాలి.

"అన్నిరకాల బావులలోను నీరు రోజురోజుకు క్రుంగిపోతున్నందున తక్షణమే ఈ ప్రాంతాలకి ప్రభుత్వం హైపవర్ డ్రిల్స్‌ను సరఫరాచేసి బావులను లోతు చేయించాలి.

"ప్రజలలో భయాందోళనలు వ్యాపిస్తున్నందున ప్రభుత్వం తక్షణం సహాయక కార్యక్రమాలను ప్రారంభించి ప్రజలను ఆదుకోవాలి".

విశాఖజిల్లా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, ఆగస్టు 22— జిల్లాలో వరుసగా నాలుగు సంవత్సరాలపాటు ఏర్పడిన అనావృష్టి ఈ సంవత్సరం తీవ్రంగా పరిణమించి జిల్లాలోని రైతుల ఆర్థిక పరిస్థితిని పాడుచేసినది. రైతులు తాము భవిష్యత్తులో ఎలాగడపాలో అని బాధపడుతున్నారు.

తాడిపూడి రిజర్వాయర్ క్రింద ఉన్న 13 వేల ఎకరాలు, శారదానది క్రింద అనకాపల్లి తాలూకాలో ఉన్న తుంపాలవద్ద ఆయకట్టు, ఉమ్మలాడివద్ద ఆయకట్టు, సీతానగరం వద్ద ఆయకట్టు పూర్తిగా అనావృష్టికి లోనయినవని తుంపాల రైతు శ్రీ మాజేటి అప్పారావు తెలియజేశారు.

భోగాపురం, భీమునిపట్నం తాలూకాలలో పరిస్థితి మరీ దారుణంగా ఉన్నదని, అనావృష్టి చాలక, వేసిన పంటలకు తెగుళ్ళు కూడా పట్టాయని శాసన సభ్యులు శ్రీ కొమ్మూరు అప్పుడు దొర తెలిపారు.

జిల్లాలో సంభవించిన నష్టాన్ని అంచనా వేస్తున్నట్లు. ఈ పరిస్థితిని హైదరాబాద్‌లో జరుగనున్న కలెక్టర్ల సమావేశంలో చర్చించనున్నట్లు జిల్లాకలెక్టరు శ్రీ పి.ఎస్. శివరామ్ ఆయింటి కలెక్టరు శ్రీ బి. ఎస్. యుగంధర్ వివరించారు.

వెంకటగిరి తాలూకా

వెంకటగిరి, ఆగస్టు 22— నెల్లూరుజిల్లా వెంకటగిరి సమితి అధ్యక్షులు శ్రీ గోపాల కృష్ణయ్యచెంద ఈ కింది విధంగా తెలియజేశారు:

"వెంకటగిరి తాలూకాలోని అన్నిగ్రామాలలో కరవు పరిస్థితి ఏర్పడినది. పశువులకు త్రాగేందుకు నీరు. తినేందుకు గ్రాసం లేక అల్లాడిపోతున్నాయి. చిన్న చిన్న చెరువులే కాక కయ్యూరు. సంగవరం. వెలికలు పెద్ద చెరువులు పూర్తిగా ఎండిపోయాయి.

"చెరువుల కింద మాగాణి భూములలో అసలు దుక్కే జరగలేదు. కపిల బావులలో పూడికలు ఎత్తిన ప్రయోజనం లేకున్నది. నిమ్మ చీని చెట్లు ఎండిపోతున్నాయి. రైతులకు శాశ్వతదష్టం సంభవిస్తుందని భయాందోళనలు చెందుతున్నారు.

"నానాటికి తిండిగింజలు కరవై పోయి పట్టణ, పల్లెలలో ప్రజలు కటకటలాడుతున్నారు. ముఖ్యంగా టవున్‌లోని చేనేతపారిశ్రామికుల దైన్యస్థితి వర్ణనాతీతంగావున్నది.

"ప్రభుత్వంవారు తక్షణమే తగు చర్యలను తీసికొని పశువులకు గడ్డి, ప్రజలకు బియ్యం చౌకడి పోల్‌ద్వారా సరఫరా చేయవలెనని, తాలూకాను క్షామ ప్రాంతంగా పరిగణించి కరువు పనులను ప్రారంభించవలెనని, శిస్తువసూళ్ళను నిలుపుదల చేయవలెనని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఆత్మకూరు

ముస్తాపురం, ఆగస్టు 22—నెల్లూరు జిల్లా ఆత్మకూరు తాలూకా ముస్తాపురం పంచాయతీ సర్పంచ్ శ్రీ కె. వెంకటరాజు ఈ కింది విధంగా తెలియజేశారు:

"ఆత్మకూరు తాలూకాలోని పెట్ట ప్రాంతం అయిన ముస్తాపురం. మంచాల ఎల్లిపాళ్ళపల్లె, చిలకలమర్రి. మంగుపల్లె, కామిరెడ్డిపాడు. గుడిగుంట, యెగువపల్లె, కంభంవాడు, రోపుకిల, కమ్మవారిపల్లె, గ్రామాలు గత నాలుగు సంవత్సరాలుగా వర్షం లేక ఒక్కభావిలోనైనా త్రాగడానికి కూడా నీరులేక ఎండిపోయి. పెట్టిన సజ్జ, రాగి, నిమ్మచెట్లు తదితర పైర్లు ఎండిపోయినాయి. పశువులకు గడ్డిలేక ఎత్తుబడిపోయాయి. రైతుకూలీలను పనులకు పిలిచే వారేలేక రోజూకు ఒక్కపూట కూడా తిండి లేక బాధపడుతున్నారు."

ఒంగోలు ప్రాంతం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఒంగోలు. ఆగస్టు 22—వదగాడ్పులు వీస్తూ, భూములు నెట్టలు వారి, భూమిపై పచ్చిగడ్డి కూడాలేక తాలూకాలోని భూమి లన్ని వాడుబడిన పొలాలవలె తయారయాయి.

దానితో ముదురు సైడు కడప, పశువులకు గ్రాసంలేక కృష్ణా, నెల్లూరు డెల్టాప్రాంతాల నుంచి లారీ వరిగడ్డి సుమారు అరు వందల రూపాయలు గిడుతుండగా,రైతులు సూటికి డు. 20 చొ లీనివేతలో డబ్బు అప్పులీసుకుని తెప్పించుకోలేక నానాయాతన పడుతున్నారు.

నల్లగొండజిల్లాలో తక్కావి ఋణాల కింద ఏడు లక్షలు మంజూరు

నల్లగొండ, ఆగస్టు 22—జిల్లాకలెక్టరు శ్రీ చంద్రమౌళిరెడ్డి, జిల్లాలో పంటలను కాపాడుకొనే నిమిత్తం పేద రైతులకు తక్కావి ఋణాల కింద ముందుగా ఇవ్వడానికి ఏడు లక్షల రూపాయలను మంజూరుచేసినట్టు ప్రకటించారు.

నల్లగొండలో మొన్న జరిగిన రెవిన్యూ అధికారుల సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ పంటలకు నీరు అందడంలేదని. దాపుల కింద పండించే పరిపైరు ఎండిపోతున్నదని వివరించారు.

ప్రారంభించి తక్కువ ధరలకు ఆహార ధాన్యాలను సరఫరా చేయాలి. అన్నిరకాల ప్రభుత్వపు అప్పుల వసూళ్ళను తక్షణమే ఆపుచేయాలి.

"అన్నిరకాల బావులలోను నీరు రోజురోజుకు క్రుంగిపోతున్నందున తక్షణమే ఈ ప్రాంతాలకి ప్రభుత్వం హైపవర్ డ్రిల్స్‌ను సరఫరాచేసి బావులను లోతు చేయించాలి.

"ప్రజలలో భయాందోళనలు వ్యాపిస్తున్నందున ప్రభుత్వం తక్షణం సహాయక కార్యక్రమాలను ప్రారంభించి ప్రజలను ఆదుకోవాలి".

విశాఖజిల్లా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, ఆగస్టు 22— జిల్లాలో వరుసగా నాలుగు సంవత్సరాలపాటు ఏర్పడిన అనావృష్టి ఈ సంవత్సరం తీవ్రంగా పరిణమించి జిల్లాలోని రైతుల ఆర్థిక పరిస్థితిని పాడుచేసినది. రైతులు తాము భవిష్యత్తులో ఎలాగడపాలో అని బాధపడుతున్నారు.

తాడిపూడి రిజర్వాయర్ క్రింద ఉన్న 13 వేల ఎకరాలు, శారదానది క్రింద అనకాపల్లి తాలూకాలో ఉన్న తుంపాలవద్ద ఆయకట్టు, ఉమ్మలాడివద్ద ఆయకట్టు, సీతానగరం వద్ద ఆయకట్టు పూర్తిగా అనావృష్టికి లోనయినవని తుంపాల రైతు శ్రీ మాజేటి అప్పారావు తెలియజేశారు.

భోగాపురం, భీమునిపట్నం తాలూకాలలో పరిస్థితి మరీ దారుణంగా ఉన్నదని, అనావృష్టి చాలక, వేసిన పంటలకు తెగుళ్ళు కూడా పట్టాయని శాసన సభ్యులు శ్రీ కొమ్మూరు అప్పుడు దొర తెలిపారు.

జిల్లాలో సంభవించిన నష్టాన్ని అంచనా వేస్తున్నట్లు. ఈ పరిస్థితిని హైదరాబాద్‌లో జరుగనున్న కలెక్టర్ల సమావేశంలో చర్చించనున్నట్లు జిల్లాకలెక్టరు శ్రీ పి.ఎస్. శివరామ్ ఆయింటి కలెక్టరు శ్రీ బి. ఎస్. యుగంధర్ వివరించారు.

మహబూబ్‌నగర్ జిల్లా పరిస్థితులు

మహబూబ్‌నగర్, ఆగస్టు 22— శ్రీ కె. కె. రెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా పరిషత్తు సర్వసభ్య సమావేశంలో జిల్లాలోని వర్షాభావం దృష్ట్యా ఇరిగేషన్ పథకాల నిర్వహణకు, చెరువుల మరమ్మతుకు 25 లక్షలను మంజూరుచేయవలసినదిగా ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

కలెక్టర్ శ్రీ వి. కె. దార్ కూడా హాజరయ్యారు. శాసనమండలి సభ్యులు శ్రీకె. రామచంద్రారెడ్డి తీర్మానాన్ని ప్రతిపాదించారు.

దుర్భిక్ష పరిస్థితుల నెదుర్కొనడానికి ప్రభుత్వ సహాయాన్ని అర్థించే నిమిత్తం ముఖ్యమంత్రి, ఇరిగేషన్ మంత్రుల వద్దకు రాయదారం పెళ్ళాలని మరొక తీర్మానంనూ నిర్ణయించారు.

చెరియాల్ బ్లాకులో దుర్భిక్ష పరిస్థితులు

వరంగల్లు, ఆగస్టు 22 — వరంగల్లు జిల్లా చెరియాల్ పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ ఎస్. రాజారెడ్డి, చెరియాల్ బ్లాకులో వర్షాలు లేనందున గ్రామాలలో దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడ్డాయని ప్రకటిస్తున్నారు. మొక్కజొన్న, జొన్న, పేరుశనగ వంటిపంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని ఆయన పేర్కొన్నారు.

నాలుగు లక్షల విలువకు మించే మైనర్ ఇరిగేషన్ పథకాలను చేపట్టాలని, రైతులకు తక్కావీ ఋణాలు మంజూరు చేయాలని, చౌకధరల దుకాణాలను వెంటనే తెరవాలని అయన సూచించారు.

పార్లమెంటు సభ్యుని పర్యటనానుభవాలు

రాజంపేట, ఆగస్టు 22— కడప, చిత్తూరు జిల్లాలలో వ్యాపించిన దుర్భిక్షం గురించి పార్లమెంటు సభ్యులు శ్రీ పి. పార్థసారథి ఈ కింది విధంగా తెలియజేశారు:

"వెంకటగిరి తాలూకాలోని అన్నిగ్రామాలలో కరవు పరిస్థితి ఏర్పడినది. పశువులకు త్రాగేందుకు నీరు. తినేందుకు గ్రాసం లేక అల్లాడిపోతున్నాయి. చిన్న చిన్న చెరువులే కాక కయ్యూరు. సంగవరం. వెలికలు పెద్ద చెరువులు పూర్తిగా ఎండిపోయాయి.

"చెరువుల కింద మాగాణి భూములలో అసలు దుక్కే జరగలేదు. కపిల బావులలో పూడికలు ఎత్తిన ప్రయోజనం లేకున్నది. నిమ్మ చీని చెట్లు ఎండిపోతున్నాయి. రైతులకు శాశ్వతదష్టం సంభవిస్తుందని భయాందోళనలు చెందుతున్నారు.

"నానాటికి తిండిగింజలు కరవై పోయి పట్టణ, పల్లెలలో ప్రజలు కటకటలాడుతున్నారు. ముఖ్యంగా టవున్‌లోని చేనేతపారిశ్రామికుల దైన్యస్థితి వర్ణనాతీతంగావున్నది.

"ప్రభుత్వంవారు తక్షణమే తగు చర్యలను తీసికొని పశువులకు గడ్డి, ప్రజలకు బియ్యం చౌకడి పోల్‌ద్వారా సరఫరా చేయవలెనని, తాలూకాను క్షామ ప్రాంతంగా పరిగణించి కరువు పనులను ప్రారంభించవలెనని, శిస్తువసూళ్ళను నిలుపుదల చేయవలెనని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఆత్మకూరు

ముస్తాపురం, ఆగస్టు 22—నెల్లూరు జిల్లా ఆత్మకూరు తాలూకా ముస్తాపురం పంచాయతీ సర్పంచ్ శ్రీ కె. వెంకటరాజు ఈ కింది విధంగా తెలియజేశారు:

"ఆత్మకూరు తాలూకాలోని పెట్ట ప్రాంతం అయిన ముస్తాపురం. మంచాల ఎల్లిపాళ్ళపల్లె, చిలకలమర్రి. మంగుపల్లె, కామిరెడ్డిపాడు. గుడిగుంట, యెగువపల్లె, కంభంవాడు, రోపుకిల, కమ్మవారిపల్లె, గ్రామాలు గత నాలుగు సంవత్సరాలుగా వర్షం లేక ఒక్కభావిలోనైనా త్రాగడానికి కూడా నీరులేక ఎండిపోయి. పెట్టిన సజ్జ, రాగి, నిమ్మచెట్లు తదితర పైర్లు ఎండిపోయినాయి. పశువులకు గడ్డిలేక ఎత్తుబడిపోయాయి. రైతుకూలీలను పనులకు పిలిచే వారేలేక రోజూకు ఒక్కపూట కూడా తిండి లేక బాధపడుతున్నారు."

ఒంగోలు ప్రాంతం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఒంగోలు. ఆగస్టు 22—వదగాడ్పులు వీస్తూ, భూములు నెట్టలు వారి, భూమిపై పచ్చిగడ్డి కూడాలేక తాలూకాలోని భూమి లన్ని వాడుబడిన పొలాలవలె తయారయాయి.

దానితో ముదురు సైడు కడప, పశువులకు గ్రాసంలేక కృష్ణా, నెల్లూరు డెల్టాప్రాంతాల నుంచి లారీ వరిగడ్డి సుమారు అరు వందల రూపాయలు గిడుతుండగా,రైతులు సూటికి డు. 20 చొ లీనివేతలో డబ్బు అప్పులీసుకుని తెప్పించుకోలేక నానాయాతన పడుతున్నారు.

వైశ్యకళాహారాలు ప్రదర్శించినందుకు పటమాట పోలీసు స్టేషన్ కానిస్టేబుల్ శ్రీ కె. శ్రీరాములుకు స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంలో జిల్లా కలెక్టర్ శ్రీ ఎమ్. వెంకటరత్నం రాష్ట్రపతి బహూమతిని అందజేస్తున్న దృశ్యం. ఎస్. పి. శ్రీ హనుమంతనాయుడుగారు కూడా చిత్రంలో చూడవచ్చు

ములకనూరులో జూనియర్ కాలేజి ఏర్పాటుకు దోహదం

—మంత్రి నరసింహారావు వాగ్దానం

తిరుపతి, ఆగస్టు 22— కరీంనగరం జిల్లా ములకనూరులో జూనియర్ కాలేజి ఏర్పాటుకు దోహదం చేయగలమని మొన్న ఇక్కడ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు వాగ్దానం చేసినట్టు తెలుస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ సహకార శాఖమంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి కరీంనగరం జిల్లా భీమదేవరపల్లి సమితికి చెందిన ములకనూరులో గ్రామీణ సహకార బ్యాంకి నూతన గిడ్డంగి భవనానికి ప్రారంభోత్సవం చేశారు.

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో మాట్లాడుతూ ములకనూరు బ్యాంకి కార్యకలాపాలను శ్రీవిజయభాస్కర రెడ్డి కొనియాడారు.

బ్యాంకులో వ్యవసాయేతరులను కూడా సభ్యులుగా చేర్చుకొని అందరకు సహాయపడవలెనని అయన సూచించారు.

శ్రీ పి. వి. నరసింహారావు మాట్లాడుతూ సహకార సంస్థలలో నిస్వార్థపరులు పని చేయవలెనని అప్పుడే సహకార సంస్థలు బాగుపడతాయని పేర్కొనింరు.

హుజూరాబాద్ తాలూకాలో తగినన్ని విద్యా సంస్థలు వున్నాయని. అవసరం వుంటే ఇంకా తెరవవచ్చునని అయన చెప్పారు.

పంచాయతి వారు, ఉన్నత పాఠశాల వారు అయనకు స్వాగత పత్రాలను సమర్పించారు.

ఆంధ్రప్రదేశ్ కోఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ పి. నరసారెడ్డి కూడా సభలో ఉపన్యసించారు.

విశాఖపట్నంలో 60 ఇళ్లు దగ్ధం

విశాఖపట్నం, ఆగస్టు 22—ఇక్కడి అక్కయ్యపాలెంలో అగ్నిప్రమాదం సంభవించి 20 ఇళ్లు దగ్ధమయాయి. అగ్ని ప్రమాదంలో సుమారు రు 30 వేల రూపాయల ఆస్తినష్టమై ఉటుందని అందనా వేశారు. అగ్నిమాపకదళాలు వెంటనే వెళ్ళి మంటలను అదుపులోకి తెచ్చాయి.

ఈ అగ్ని ప్రమాదం సమయంలో జబ్బుతో ఉన్న ఒక వ్యక్తి మరణించాడు. అయితే, అగ్ని ప్రమాదంవల్ల అతను మరణించలేదని పోలీసు హువరించెందెలు శ్రీ కె. శరణ్యన్ తెలియపరచారు.

మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ గుడివాడ వెంకటరమణ. వార్డు కౌన్సిలరు శ్రీ రహమాన్, పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కె. బలరామ అస్థలానికి వెళ్ళి అగ్నిబాధితులను పరామర్శించారు.

హరిజన, గిరిజనులకు భూ వసతులు

చరంగల్లు, ఆగస్టు 22—భూములు లేని హరిజనులు, గిరిజనులకుకడచిన నవకొండు నెలలలోను మూడు లక్షల ఎకరాలు ఇచ్చినట్టు రాష్ట్రరెవిన్యూ మంత్రి శ్రీవి.బి. రాజు నిన్న ఇక్కడ తెలియజేశారు.

ఇంకా సాగుబడి కావలసిన భూములు ప్రభుత్వం అధీనంలో చాలా వున్నాయని అయన అన్నారు.

మార్కాపురంలో అష్టావధానం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మార్కాపురం. ఆగస్టు 22— ఇక్కడి శ్రీ లక్ష్మీచెన్నకేశవస్వామి దేవాలయంలో ఇటీవల మునిసిపల్ కౌన్సిల్ చెయిర్మన్ శ్రీ గ్రంథి రఘురామగుప్త అధ్యక్షతన "మధురకవి" శ్రీపేక్ మహబూబ్ అష్టావధానం జరిగినది.

అధ్యక్షులు రవిగారికి కొంత నగదు. దుశ్శాలువలను బహూకరించారు.

పదవీవిరమణ గావించిన ఉపాధ్యాయులు శ్రీ పి. బాలవీరయ్యనుకూడా సభలో సన్మానించారు. అయన కార్యదక్షతను, విద్యా సేవలను పలువురు ప్రముఖులు ప్రశంసించారు. సూరాసిపస్త్రాలను బహూకరించారు. శ్రీ అరవపల్ల పేరేశెట్టి వందన పద్యపఠనతో సభ ముగిసినది.

ప్రభుత్వ ఉత్తరువులపట్ల వి. ఎల్. డబ్ల్యూల అసంతృప్తి

రాయబారం వెళ్ళాలని కార్యవర్గం నిర్ణయం

నెల్లూరు, ఆగస్టు 22— ఆంధ్రప్రదేశ్ గ్రామ సేవకుల, సేవికల సంఘం కార్యవర్గ సమావేశం యిటీవల యిక్కడ శ్రీ టి. ఎల్. బాబూరావు అధ్యక్షతన జరిగింది.

రాష్ట్ర, జిల్లా శాఖల కార్యక్రమాలను సబ్‌కమిటీలు కార్యదర్శి శ్రీ అనంతరాములు అగ్రికల్చరల్ వి. ఎస్. సి. చదువుతున్న గ్రామ సేవకులకు జీతాలు స్కాలర్ షిప్పులు చెల్లించ గూడదన్న ప్రభుత్వ ఉత్తరువును విమర్శించారు. అఖిల భారత గ్రామ సేవకుల, సేవికల సమాఖ్య అధ్యక్షులు శ్రీ బి. వెంకటేశ్వరరావు. శ్రీ కె. జగ్గారావు. శ్రీ అప్పలరాజు ప్రభృతులు దెవ్యుటేషన్ మీద అగ్రికల్చరల్ కోర్సులు చదువుతున్న వి. ఎల్. డబ్ల్యూలకు స్కాలర్ షిప్పులను ఆపివేయడం పట్ల కార్యవర్గం తీవ్ర అసంతృప్తి ప్రకటించింది. గ్రామసేవకులకు ప్రభుత్వం యిస్తున్న ఆర్థిక సహాయం కొనసాగించాలని కోరింది.

సర్వీస్ నియమాల గురించి ప్రమోషన్ అవకాశాల గురించి చర్చించేందుకు పంచాయతీరాజ్ కమిషనరీ వద్దకు ఒక ప్రతినిధివర్గాన్ని పంపాలని సమావేశంలో నిర్ణయించారు.

నాగలాపురంలో సాహితీ సమాఖ్య సభ

పిచ్చాటూరు, ఆగస్టు 22— ఇటీవల సర్వసాహితీ సమాఖ్య తరపున చిత్తూరు జిల్లా నాగలాపురంలో ద్వితీయ సమావేశం జరిగినది. సభకు పిచ్చాటూరు పంచాయతీ సమితి ప్రెసిడెంటు శ్రీ రెడ్డివారి చెంగారెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ పల్లంపాటి వెంకటసుబ్బయ్య మాట్లాడారు.

శ్రీ దూతలూరి బగన్నాథం తాము వ్రాస్తున్న "తులసీదళం" కావ్యం నుంచి కొన్ని రసవత్తర ఘట్టాలను గానంచేశారు. బి.డి.ఓ శ్రీ మల్లీశ్వరరావు కూడా సభలో ప్రసంగించారు.

శ్రీ సూతలపాటి గంగాధరం తొలుత అహూతులకు స్వాగతం పలికి, సమాఖ్య గత సమావేశపు నివేదికను చదివారు.

చివరలో శ్రీ దత్వల మునికన్నయ్య వందన సమర్పణం చేశారు.

కర్నూలు బోధనా కళాశాలలో తెలుగు పండితులకు శిక్షణ

కర్నూలు, ఆగస్టు 22—ఇక్కడి ప్రభుత్వ బోధనా కళాశాలలో తెలుగు పండిత శిక్షణకై వచ్చిన అభ్యర్థులను గత నెల 23వ

అమరావతి ప్రాంతంలో పెద్దపెట్టున అల్లర్లు

వరుద్‌లో పోలీస్ స్టేషన్‌పై దాడి: కాల్పులలో నల్గురి మరణం

నాగపూర్ ఆగస్టు 22—

నిన్న అమరావతి జిల్లాలోని వరూద్‌వద్ద ఒక పోలీస్ స్టేషన్‌పై దాడి జరిపి తగులబెట్టిన మూడు వేలమంది సమూహంపై పోలీసులు కాల్పులు జరిపిన ఫలితంగా అక్కడికక్కడే ఇద్దరూ, గాయపడిన వారిలో ఇద్దరు ఆస్పత్రిలో మరణించినట్టు తెలుస్తున్నది.

నేటి ఉదయం నాగపూర్ పట్టణంలో అల్లరిచేసిన మూకపై పోలీసులు దాష్పాయువు ప్రయోగించారు.

నగరంలో సంఘర్షణలు జరిగిన రెండు ప్రదేశాలలో పోలీసులు ఇట్టి చర్య తీసుకోవలసివచ్చింది.

అమరావతి రోడ్డులోని కామర్స్ కాలేజి వద్ద, సివిల్ లైన్స్ సమీపంలోని హిస్లాప్ కాలేజివద్ద దాష్పాయువు బుల్లను ప్రయోగించడం జరిగింది.

పట్టణంలో దుండగులు దౌర్జన్య చర్య అకు పాల్పడి ప్రజల ఆస్తిపాస్తులను ధ్వంసం చేసినట్టు అమరావతి కలెక్టర్ పి. టి. ఐ విలేకరికి తెలియజేశారు.

నాగపూర్‌నగర పరిసరాలలో గృహదహనాలు, రాళ్లు విసరడంవంటివి గత రాత్రి వరకు జరిగినట్టు, పోలీసులు దాష్పాయువు బుల్లను ప్రయోగించినట్టు వార్తలు వస్తున్నాయి.

మోహ్‌మల్ పట్టణంలో జరిగిన సంఘర్షణలలో ముగ్గురు పోలీసు అధికారులు, ఇతరులు ఎనిమిదిమంది పోలీసులు గాయపడ్డారు.

మోహ్‌మన్ పట్టణంలో జిల్లా మేజిస్ట్రేట్ 144 వ సెక్షన్‌ను ప్రయోగించారు.

బులాడానా జిల్లా మల్కాపూర్‌లోని ఒక పోస్టాఫీసుపై పడిన మూకను చెదరగొట్టే సందర్భంలో ఒక పోలీసుకు గాయాలు ప్రమాదకరంగా తగిలినట్టు తెలుస్తున్నది.

అకోలా జిల్లాలోని షిమోగోనాలో జరిగిన కల్లోలాల ఫలితంగా ఇద్దరు పోలీసులు గాయపడ్డారు.

మూర్తిజాపూర్ అచల్‌పూర్ పానింజర్ రైలు బండిని ప్రదర్శకులు నిలిపివేశారు.

మూర్తిజాపూర్ రైలుస్టేషన్‌ను, పోస్టాఫీసును ప్రదర్శకులు పూర్తిగా తగులబెట్టారు.

నాగపూర్ — బిలాస్‌పూర్ ప్యాసింజర్‌ను [illegible] పోలీసులు [illegible] ప్రేమోళించింది.

నేటి పరిస్థితి

నాగపూర్, అమరావతి, అకోలా నగరాలలో పరిస్థితి నేడు కొంతవరకు మెరుగుపడినట్టు తెలుస్తున్నది.

అకోలా, నాగపూర్ పట్టణాలలో విధించబడిన కర్ఫ్యూ ఎత్తివేయబడింది.

అమరావతిలో మాత్రం కర్ఫ్యూ నేటి మధ్యాహ్నం వరకు పొడిగించబడింది.

అకోలా, నాగపూర్‌లలోని విద్యాసంస్థలన్నీ నేటి నుంచి పునః ప్రారంభమైనాయి. నేటి బస్సులు మామూలుగానే పని చేస్తున్నాయి.

ఇటీవల అకోలా, నాగపూర్ పట్టణాలలో ప్రారంభమైన సంఘటనలలో ఇప్పటికి పదకొండు వేల మంది అరెస్టుఅయారు.

నాగపూర్ పౌరుల కార్యాచరణసంఘం వారు పెద్దఎత్తున ఊరేగింపులుజరిపి రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు.

కొందరు ప్రదర్శకులు పాత సెక్రెటేరియట్‌పైకి ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నచోటికి పోవయత్నిస్తుంటే పోలీసులు నిరోధించారు.

అకోలా, అమరావతి నాగపూర్ తూర్పు ప్రాంతాలలో విధించబడిన కర్ఫ్యూ రేపు ఉదయం ఎత్తివేయబడుతుంది.

ఆందోళనను విరమింపవలసిందిగా ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ చేసిన అభ్యర్థనను ఒక విద్యార్థుల సమావేశంలో విద్యార్థులు తోసిపుచ్చారు.

ఉద్యమాన్ని అణచివేసే యత్నంలో పోలీసులు అమానుషంగా జరిపిన కాల్పులు, లాఠీ ఛార్జీలను నిరసిస్తూ తమ ఆందోళన కొనసాగిస్తామని తీర్మానించారు.

నాగపూర్ పట్టణంలో ప్రశాంతంగా వున్నా దానితోపు ప్రాంతంకూడా ఆందోళనమైంది. దాష్పాయువు ప్రయోగాలు, లాఠీ ఛార్జీలు జరిగాయి.

ఆంధ్ర యూనివర్శిటీ బి. టెక్ IV పరీక్షా ఫలితాలు

వాల్తేర్, ఆగస్టు 22— గత మే జూన్ నెలలో జరిగిన బి. టెక్ IV (కెమికల్ ఇంజనీరింగ్) పరీక్షలలో ఉత్తీర్ణులయిన అభ్యర్థుల రిజిష్టర్ నంబర్లు దిగువ యివ్వబడినవి:

బి. టెక్ IV (కెమికల్ యింజనీరింగ్) (ఇంటిగ్రేటెడ్) పరీక్షలు మొత్తం పరీక్షలో ఉత్తీర్ణులు: 224 నుంచి 229 231 232 233 234 237 238 240 241 243 247 249 251 252 253 255 257 258 260 261 262 265 267 నుంచి 273 276 277 278 279 280 282 నుంచి 295.

254 రిజిష్టర్ నెంబర్ గల అభ్యర్థి "థెర్మోడైనమిక్స్"లో తప్ప తక్కిన అన్ని సబ్జక్టులలోను ఉత్తీర్ణుడయినాడు. 268 రిజిష్టర్ నంబరుగలఅభ్యర్థి హ్యూయెర్స్ లలోను ఉత్తీర్ణుడయినాడు.

1968 సెప్టెంబరు పరీక్షలకు పేపర్‌పీజు లేకుండా పీజు చెల్లించడానికి, దరఖాస్తు పెట్టుకొనడానికి ఆఖరు తేది 1968 ఆగస్టు 24

ఆగస్టు 25 వ తేదీ దేశోద్ధారకుని శత జయంత్యుత్సవాలు

హైదరాబాద్, ఆగస్టు 22 - దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారి శత జయంత్యుత్సవాలు ఆదివారం (25.8.68) సాయంత్రం ఇక్కడ సాహిత్య అకాడమీ తరఫున జరుగుతాయి.

శ్రీ యుతులు నోరి నరసింహశాస్త్రి, ఆరుద్ర, క్రొవ్విడి లింగరాజు ప్రభృతులు శ్రీ నాగేశ్వరరావు జీవిత విశేషాలు, సాహిత్య సేవలగురించి ఉపన్యసిస్తారు.

గుంటూరు రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యాన జరిగిన టేబుల్‌టెన్నిస్ పోటీలను గురించి నివేదిక సమర్పిస్తున్న క్లబ్ కార్యదర్శి శ్రీ డి. కుమార్‌ను, పోలీసు సూపరింటెండెంట్ శ్రీ జి. హనుమంతనాయుడును చిత్రంలో చూడవచ్చు

బ్యాంకులపై ప్రభుత్వం అజ్మాయిషీ బిల్లు

రాజ్యసభలో పలువురి నిశిత విమర్శ

బిల్లులోని 36 ఎడి క్లాజ్‌ను తొలగించాలని మోహన్ ధారియా, భూపేష్ గుప్తాల సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 22—

బ్యాంకులపై ప్రభుత్వం అజ్మాయిషీకి ఉద్దేశించిన బ్యాంకింగ్ చట్టాల సవరణ బిల్లును నిన్న రాజ్యసభలో నిశితంగా విమర్శించారు.

ఈ బిల్లును లోకసభ ఈవరకే ఆమోదించింది.

ఈ బిల్లును కాంగ్రెసు సభ్యులు శ్రీ మోహన్ ధారియా, అర్జున ఆరోరా, శ్రీ రిజాల్‌రామ్, కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్‌గుప్తా, మార్క్సిస్టు సభ్యుడు శ్రీ ఎ. వి. థలర్జలు ఇది కేవలం "కన్నీటి తుడుపు" మాత్రమేనని విమర్శించారు.

ఇది బ్యాంకు నిర్వహణాధికారులు తమ ఉద్యోగంపై అజ్మాయిషీకి మాత్రమే ఉద్దేశించినట్టుగా కానవస్తున్నదని వారు విమర్శించారు.

బిల్లులోని ఎనిమిది ఇతర అంశాలు నెలకట్టు కమిటీ బిల్లులో తీవ్ర మార్పులు తీసుకొనిరావాలని, బ్యాంకులలో ట్రేడ్ యూనియన్ కార్యకలాపాలను నిరోధించడానికి ఉద్దేశించిన 36 ఎడి క్లాజ్‌ను తొలగించాలని వారు సూచించారు.

ఈ బిల్లులోని క్లాజ్ 36 ఎడి కార్మిక మంత్రిత్వశాఖపై ఆర్థిక శాఖ ఆధిపత్యానికి దారితీస్తున్నదని, ఇది అవాంఛనీయమని శ్రీ మోహన్ ధారియా (కాంగ్రెసు) విమర్శించారు.

భారతప్రభుత్వం మొట్టమొదటిసారిగా భారత కార్మిక మహాసభను సంప్రతించకుండా కార్మికుల హక్కుల విషయంలో జోక్యంచేసుకొంటున్నదని అయన అన్నారు.

ఈ సమస్యకు కార్మిక మంత్రి శ్రీ జైశుక్లాల్ హాథీ ఎందుకు విరసన తెలిపలేదని శ్రీ భూపేష్ గుప్తా ప్రశ్నించారు.

పెట్టుబడిదారులను, బ్యాంకి యజమానులను సంప్రతించి ఆర్థిక మంత్రిత్వ శాఖ ఈ క్లాజ్‌ను బిల్లులో చేర్చినదని ఆరోపించారు.

1957 లో ఆర్థిక మంత్రిగా వున్న శ్రీ మురార్జీ దేశాయి భారత కార్మిక మహాసభ ఆమోదించిన అవసరాల ప్రాతిపదికపై వేతనాలు వుండాలన్న అభిప్రాయాన్ని తోసిపుచ్చారు.

"వేగంగా పోయే రైళ్ళపై" హైదరాబాద్‌లో శ్రీ రావు ప్రసంగం

హైదరాబాద్, ఆగస్టు 22— ఇటీవల "ఇన్‌స్టిట్యూట్ అఫ్ ఇంజనీర్స్" సభలో దక్షిణ మధ్య రైల్వే సీనియర్ డిప్యూటీ జనరల్—మేనేజర్ శ్రీ టి. ఎస్. రావు "వేగంగా పోయే రైళ్ళ కిటుకు" అనే అంశంపై ప్రసంగించాడు.

సభకు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ ఎస్.ఎస్. స్వామినాథన్ అధ్యక్షత వహించారు.

లెఫ్టినెంట్ కర్నల్ నారాయణన్ వందన సమర్పణ చేశారు.

హైదరాబాద్‌లో ఒక వ్యక్తి కత్తిపోట్లకు గురి

హైదరాబాద్, ఆగస్టు 22 — పేరు మోసిన "బాంబ్" అనే రౌడీ ఇటీవల కత్తిపోట్లకు గురియై ఇక్కడి ఉస్మానియా జనరల్ ఆస్పత్రిలో వున్నట్టు తెలుస్తున్నది.

అతనిని కొందరు సంఘ విద్రోహులు అఫ్‌జల్‌గంజ్ ప్రాంతంలో పొడిచినట్టు తెలుస్తున్నది.

ఇరు వర్గాల మధ్య పూర్వ కక్షలు వున్నట్టు అనుకుంటున్నారు.

బాంబ్ పరిస్థితి విషమంగా వుందని ఆస్పత్రి వర్గాలు తెలియజేశాయి.

ధార్మిక సంప్రదాయ ప్రబోధం

కంచికామకోటి స్వామి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 22— వేదాలు, ఉపనిషత్తులు, పురాణాలలో విశిష్టమైన ధర్మాలను, ప్రాచీన నైతిక విలువలను నేటి తరంలో ప్రచురింపచేస్తే, అద్భుతమైన ఫలితం వుంటుందని కంచికామకోటిస్వామి గత రాత్రి విద్యానగర్‌లో ఆగమ శిల్ప వ్యాస భారత సదస్సులో ఉపన్యసిస్తూ ప్రవచించారు.

సదస్సును గవర్నర్ శ్రీ దేశాయ్ ప్రారంభించారు.

మన పూర్వీకులు విడువమానము, కాష్ఠబద్ధములయిన ధార్మిక సంస్కృతిక సాంప్రదాయాన్ని ఏర్పరచారని గవర్నర్ దేశాయ్ అంటూ, ఇంకా పట్టణవాసులకన్నా ఎల్లీయులే భిన్నంగా వున్నందుకు హర్షాన్ని వెలిబుచ్చారు.

ఈ సందర్భంలో మంత్రి శ్రీ రామలింగరాజు కూడా ప్రసంగించారు.

కార్యనిర్వాహక సంఘ అధ్యక్షులు శ్రీ మేల్కోటే సదస్యులను ఆహ్వానించారు.

సంఘ కార్యదర్శి శ్రీ కె. ఎల్. మనోహర్ స్వామివారికి స్వాగతవచనం సమర్పించారు.

తొలుత వివిధ శాస్త్రాలను ఏనుగపై పెట్టి ఊరేగింపులో సదస్సుకు కొనితెచ్చారు.

ఆగమ శిల్ప శాస్త్ర గ్రంథాలు, ప్రాచీన ఆలయ శిల్పాల ప్రదర్శనను గవర్నర్ మండలివారిచే "రాయలు" ప్రవర్తింపబడింది.

ఈ సభలు సెప్టెంబర్ రెండు వరకు కొనసాగుతుంది.

లక్షరూపాయల దొంగ సరుకు స్వాధీనం

రాష్ట్రంలో రెండు రోజులుగా జరిపిన దాడుల ఫలితంగా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 22— రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో నిరవరోధక విభాగంవారు గత అదివారం, సోమవారాలలో జరిపిన దాడులలో 17028 బస్తాల [illegible] స్వాధీనమైనట్టు పోలీసు సూపరింటెండెంట్ శ్రీ గుడునాథరావు ఇటీవల తెలియజేశారు.

చిత్తూరు జిల్లాలోని పుంగనూరు సమీపంలో నేర నిరోధక శాఖవారు అరబండ్లను విడిపించి అరు వేల రూపాయలు విలువగల 53 బస్తాల ఆహారధాన్యాలను స్వాధీనపరచుకొని, దొంగ రవాణాదారులను అరెస్టుచేసినట్టు తెలుస్తున్నది.

గత ఆదివారంనాడు ఎమ్మిగనూరులోని ఒక రైసు మిల్లుపై దాడిచేసి 42 వేల రూపాయలు విలువగల 348 బస్తాలు స్వాధీనం చేసుకున్నారు.

చిత్తూరుజిల్లాలోని రాయలపేటలో 27 వేల విలువగల 402 బస్తాలను స్వాధీనం చేసుకుని ఏడుగురు డీలర్లను అరెస్టు చేశారు.

విశాఖ జిల్లాలోని పెందుర్తిలో గల ఒక హోల్‌సేల్ దుకాణంపై దాడి జరిపి, అరు వేల విలువ గల 111 బస్తాలు స్వాధీనపరచుకున్నట్టు తెలుస్తున్నది.

తునిలో ఒక స్త్రీనుంచి ఏడు వేల విలువగల 70 బస్తాల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్టు, స్త్రీని అరెస్టు చేసినట్టు తెలుస్తున్నది.

పారిశ్రామికులకు ప్రోత్సాహం

ప్రత్యేక సంఘం నియామకం

హైదరాబాద్, ఆగస్టు 22—రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ఉత్సాహపడే వారికి సహాయం చేయడానికై అధికార నిబంధిని మెరుగువరచడానికి చర్యలు తీసుకుంటున్నట్టు ప్రభుత్వ అధికార ప్రతినిధి ఒకరు నిన్న విలేకరులతోచెప్పారు.

పారిశ్రామికుల నుంచి దరఖాస్తులను పరిశీలించేందుకుగాను ఉన్నతాధికారుల సంఘం ఏర్పడుతున్నది.

ఒకసారి ఒక పథకం అంగీకరింపబడిన తరువాత, ఆ పథకం అమలు కావడానికి కావలసిన స్వరూప స్వభావ అవసరాల గురించి పారిశ్రామికునికి పట్టి చింత కుంటుంది.

మాటపోయిన బాలిక

మానసిక వైద్యులతో పోలీసుల సంప్రతింపులు

హైదరాబాద్, ఆగస్టు 22— గత ఆదివారంనాడు తనను రక్షించబోయిన ఆగంతకుని హత్యను కళ్ళారా చూచి మాట పడిపోయిన బాలిక విషయమై ఇద్దరు ప్రఖ్యాత మానసిక వైద్యనిపుణులతో హైదరాబాద్ పోలీసువారు సంప్రతిస్తున్నారు.

ఈ 16 ఏళ్ళ బాలిక గతాన్ని వరంగల్ పోలీసులు విచారించారు. వరంగల్‌లో తల్లిదండ్రులవద్ద ఆ బాలిక హైదరాబాద్‌కు రాకమునుపు వుండేది.

ఆ బాలికకు మాట వచ్చినా గాంధీ ఆస్పత్రిలో చికిత్స జరుగుతున్నది.

ఆమెకు ఫిట్లు వస్తున్నాయి.

ఇంతవరకు పోలీసులు బాలికను అపహరించిన వ్యక్తినిగాని, హత్యచేసిన వ్యక్తి జాడనుగాని కనుక్కోలేకపోయారు.

"వాళ్ళు అసలు జీవించివుంటే" ఈ సమస్యను వైద్యనిపుణులు తమ నివేదికను సమర్పించిన అనంతరం పరిష్కారం కాగలదని అనుకుంటున్నారు.

మద్రాసు రాష్ట్రంలోని ప్రతి పాఠశాలలోను ఎదిహేను మంది. అంతకంటె ఎక్కువ మంది విద్యార్థులు తమిళంలో కాక, ఇతర భాషలలో విద్యాబోధనను కోరితే అందుకు తగు ఏర్పాట్లు చేయడానికి ప్రభుత్వం నిశ్చయించినట్టు విద్యామంత్రి శ్రీ నెడుంజెళియన్ ఆగస్టు 21 వ తేదీన అసెంబ్లీలో తెలియజేశారు.

విపణి వీధి

బులియన్ మార్కెట్

విజయవాడ, ఆగస్టు 22—

వెండి 1 కిలోగ్రామ్	552.00
10 గ్రాములు	5.60

కొబ్బరికాయలు (1000)

విజయవాడలో	380.00
పాలకొల్లులో	330.00
అమలాపురంలో	300.00

ధాన్యం (కొత్తవి)

అక్కుబిల్ల	51.00
నెంబర్లు	57.00

బియ్యం (కొత్తవి)

అక్కుబిల్ల	107.00
నెంబర్లు	120.00

అపరాలు

కందులు	125.00
మినుములు	130.00
పెసలు	115.00
శనగలు	104.00
వేడుశనగ నూనె	340.30

మద్రాసు మార్కెట్ (ఓపెనింగ్)

మద్రాసు, ఆగస్టు 22—

వేడుశనగపప్పు	138.00
వేడుశనగ నూనె	315.00
వేడుశనగ పిండి	39.00
ఆముదం నూనె	270.00

హైదరాబాద్ ధరవరలు

హైదరాబాద్, ఆగస్టు 22—

శ్రీ కె. జయప్రకాష్ రామ్ అండ్ కో వారి వద్ద నేటి ధరవరలు ఈ విధంగా ఉన్నాయి. ఫోన్ : నెం. (43989)

(ధరలు 100 కె. జి. లకు)

తెల్ల జొన్నలు	95.00 103.00
పసుపు జొన్నలు	70.00 75.00
పచ్చ జొన్నలు	82.00 83.00
వరుపు	510.00 520.00
కందులు	105.00 120.00
ఎర్ర కందులు	114 00 115.00
పెసలు	120.00 124.00
మినుములు	150.0 155.00
శనగలు	95.00 100.00
ఉలవలు (నల్లవి)	76.00 80.00
బెల్లం	165.00 200.00
తైదులు	68.00 70.00
మొక్క జొన్నలు	72.00 74.00
మిరపకాయలు	190.00 250.00
చింతపండు	125.00 200.00
ఉల్లిగడ్డలు	66.00 70.00
గోధుమలు (వర్జతి)	135.00 138.00
పక్క గోధుమలు	— —
కుసుమలు	88.00 92.00
నువ్వులు	160.00 190.00
ఇలాతిపలుపలు-చిన్నవి	— —
ఇలాతిపలుపలు-పెద్దవి	195.00 198.00
ఆముదాలు	107.00 108.00
ప్రత్తి గింజలు	75.00 80.00
పెద్ద కందిపప్పు	165.00 170.00
చిన్న కందిపప్పు	118 00 160.00
మినపప్పు	195.00 200.00
పెసరపప్పు	165.00 170.00
శనగపప్పు	125.00 126.00
పిరిశనగ పప్పు	166.00 168.00
ధనియాలు	170.00 175.00
ఇలాతికాయ	125.00 130.00
ఇలాతికాయ పెద్దది(కొత్తది)	67.00 75.00
ఇలాతికాయ చిన్నది (కొత్తది)	65.00 —

రామచంద్రపురం హెవీ ఎలక్ట్రికల్స్

మామూలుగా పనులకు హాజరయ్యారట

హైదరాబాద్, ఆగస్టు 22—రామచంద్రపురంలోని భారత్ హెవీ ఎలక్ట్రికల్స్‌లో పనిచేస్తున్న నుమారు వందమంది చెకోస్లావాకియా జాతీయులు నేడు తమ దేశంలో సంభవించిన హఠాత్పరిణామాలను తెలుసుకొన్నప్పటికీ, తమ పనులకు మామూలుగా హాజరయ్యారు.

సూర్యోదయం కాకముందే రేడియో ప్రసారాలద్వారా తమ దేశంలో పరిణామాలను గురించి వారిలో చాలామంది తెలుసుకున్నారు.

చెకోస్లావాకియాకు చెందిన ఒక టెక్నీషియన్ నేడు యు, ఎస్, ఐ. ఆఫీసుకు ఫోను చేసి, ప్రాగ్‌లో ఏమి జరుగుతున్నదీ తెలుపవలసిందిగా కోరారు.

లేకుండా ఈ ప్రత్యేక సంఘం పరిశీలించి ఏర్పాటు చేస్తుంది.

ఈ విషయమై మంత్రివర్గం ఈ వారంలో సమావేశమై నిర్ణయం తీసుకుంటుంది.

ఆర్. టి. సి. సిబ్బంది సమస్యలు

డివిజన్ స్థాయిలోనే పరిష్కరించాలని

శ్రీ కృష్ణమూర్తి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 22— ఉద్యోగులు చేసిన అప్పీళ్ళను డివిజన్ స్థాయిలోనే పరిష్కరించాలని, మెకానికల్ సిబ్బందికి కూడా రన్నింగ్ సిబ్బందికిగల వసతులు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగుల ప్రధాన కార్యదర్శి శ్రీ పేర్ని కృష్ణమూర్తి కోరారు.

జూన్ అరు నుంచి కార్పొరేషన్ పెంచిన కరవు భత్యం అమలులోకి రాగలదన్న వార్తపై హర్షాన్ని తెలియబరుస్తూ, రిటైర్‌అయిన ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ కేసులను వెంటనే పరిష్కరించవలసిందిగా శ్రీ కృష్ణమూర్తి కోరారు.

అన్ని డిపోలలోను అల్పాహార కేంద్రాలను ఏర్పాటుచేయించాలని ఆయన కోరారు.

కృతజ్ఞతాభివందనలు

మా కుమారుడు పెద్దాపురం మహారాణి కాలేజీలో కామర్సు లెక్చరర్ చిరంజీవి సత్యనారాయణరావుకు, గూడలి వాస్తవ్యులు స్వర్గీయ శ్రీ ఆళం దాలకృష్ణయ్యగారి కుమార్తె చిరంజీవి సౌభాగ్యవతి సుగుణకు తి. 8-5-1968 న నెల్లూరులో వివాహం జరిగిన సందర్భంలో స్వయంగా విచ్చేసి, వధూవరులను ఆశీర్వదించిన బంధు మిత్రులకు, శుభాకాంక్షలు పంపిన ప్రముఖులకు మా కృతజ్ఞతాభివందనలు సమర్పిస్తున్నాము.

పెద్దాపురం, 15-8-68. } బచ్చు గురుమూర్తి, నాగరత్నమ్మ.

బొంబాయి, మరాఠమందిర్‌లో విజయవంతంగా 35 వ వారం నడుస్తున్న బ్రహ్మాండమైన హిట్ పిక్చరు!

నేడే ఉదయంఆటతోప్రారంభం

అలంకార్-విజయవాడ
విబర్టీ-గుంటూరు

పూర్తివినోదభరితచిత్రం

షాగిర్ద్

టెక్నికలర్



24 మరియు 25 విజయవాడ, గుంటూరులలో ఉదయం ఆటలు తలవు

క్రిక్కిరిసిన ప్రేక్షకులతో 9 వ రోజు

శ్రీ సరస్వతి ... వైజాగ్

తలనొప్పియా?

అనాసిన్

నొప్పి నివారణకు
అమోఘమైంది ఎందుకంటే
అది 4 విధాలుగ పని చేస్తుంది



అతి శీఘ్ర నివారణకు
2 అనాసిన్ తీసుకోండి

Read more: Geoffrey Manners & Co. Ltd.

పత్రికా ప్రశంసలు
ప్రజాభిమానం పొందిన
కుటుంబ చిత్రం!

నీరిని బోధించే వసంతరైవ వినోదాత్మకచిత్రం లక్ష్మీనివాసం శ్రీ రంగారావు నటన అద్భుతంగా వుంది. శ్రీమతి అంజలీదేవి నటన కొత్తరహా నడిచింది.

— ఆంధ్రప్రభ

నవరత్న పిక్చర్స్ వారి

లక్ష్మీనివాసం

దర్శకత్వం
వి. మధుసూదనరావు

మహాదేవన్ సంగీతంలో పాటలన్నీ ఇంపుగా వున్నాయి. వి. మధుసూదనరావు దర్శకత్వంలో చిత్రం సకలజన మనోరంజకంగా తయారైంది. కుటుంబ సమేతంగా చూసి ఆనందించతగ్గ చిత్రం లక్ష్మీనివాసం.

— ఆంధ్రవిజ్ఞాన

మగవాడైనా ... ఆడదైనా అతిగా ప్రేమకు పోయి... డబ్బును మంచినీళ్ళప్రాయంగా ఖర్చుపెడితే చివరకుమిగిలేది... 'భవతీభిక్షాందేహి' అని చక్కగా నిరూపించే చిత్రం లక్ష్మీనివాసం.

— ఆంధ్రజ్యోతి

6 వ వారం

దర్శకులు వి. మధుసూదనరావు ఎక్కడా అసహజం లేకుండా... కథనుసాపీగా నెబ్యులాయిడ్‌పై చిత్రీకరించారు — మాటలు సూటిగా ... భావయుక్తంగా తెలుగు నుడికారం పుట్టిపడేలా వున్నాయి.

— విశాలాంధ్ర

Printed and published by K L N Prasad
Andhra Printers Ltd, Vijayawada-2.
Editor Nelle Venkateswara Rao.